
దర్శించండి - తరించండి
స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం
కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.
సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...
శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి
శాశ్వత అన్నదాన ట్రస్టులో భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాణిపాకం బ్రాంచ్
A/c No. 30178925930, IFSC No. SBIN0010105
మరిన్ని వివరాలకు : 08573-281112, 281747



# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

విజయవాడ, హైదరాబాద్ నుండి ప్రచురణ



SINCE: 1984
చైతన్య కాలేజ్
Cell: 93908 22625
ONE SITTING (For Discontinued)
B.Tech, M.Tech, Diploma
M.B.A, M.C.A, M.Sc, M.A.
B.A, B.Com, B.Sc, B.B.A,
U.G.C. Recog. Universities
10th & Inter TOSS / APOSS / NIOS

డైరెక్టర్: బి.వి. త్రినాథ్ M.A, M.Ed, M.Phil, L.L.B



| విజయవాడ | సంపుటి : 24 | సంచిక : 309 | ది. 20-2-2026 | శుక్రవారం | పేజీలు : 8 | వెల : రూ.1/- |
|---|---|---|---|---|---|---|
| VIJAYAWADA | Vol.No : 24 | Issue No : 309 | Date : 20-2-2026 | Friday | Pages : 8 | Rs.1/- |


# రేపు ఢిల్లీకి సీఎం చంద్రబాబు..
# ఏఐ ఇంపాక్ట్ సదస్సులో కీలక ఒప్పందాలు!

## ఏపీని టెక్నాలజీ హబ్‌గా మార్చే లక్ష్యంతో సీఎం చంద్రబాబు ఢిల్లీ పర్యటన

● ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ 2026లో పాల్గొననున్న ముఖ్యమంత్రి ● ఐబీఎం, ఐఐటీ మద్రాస్, ఎన్విడియా వంటి దిగ్గజ సంస్థలతో కీలక ఒప్పందాలు ● 10 లక్షల మంది యువతకు ఏఐ, క్వాంటం టెక్నాలజీలో నైపుణ్య శిక్షణ ● కేంద్ర మంత్రులు, పారిశ్రామికవేత్తలతో సమావేశం కానున్న చంద్రబాబు



**అమరావతి,ఫిబ్రవరి 19 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్‌ను ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) రంగంలో అగ్రగామిగా నిలబెట్టడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు ఢిల్లీలో కీలక పర్యటన చేపట్టనున్నారు. రేపు ఫిబ్రవరి 20, ఢిల్లీలోని భారత్ మండపంలో జరగనున్న 'ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ 2026'లో ఆయన పాల్గొంటారు. ఈ పర్యటనలో భాగంగా రాష్ట్రంలో ఏఐ ఆధారిత అభివృద్ధికి, యువతకు నైపుణ్య శిక్షణకు మార్గం సుగమం చేసేలా పలు అంతర్జాతీయ దిగ్గజ సంస్థలతో కీలక ఒప్పందాలు (ఎంఓయూలు) చేసుకోనున్నారు. ఈ సదస్సులో భాగంగా ఏపీ ప్రభుత్వం పలు చరిత్రాత్మక ఒప్పందాలకు శ్రీకారం చుట్టనుంది. రాష్ట్రంలోని 10 లక్షల మంది యువతకు ఏఐ, క్వాంటం టెక్నాలజీ, సైబర్ సెక్యూరిటీ వంటి భవిష్యత్ సాంకేతికతల్లో నైపుణ్యాలు కల్పించేందుకు దిగ్గజ ఐటీ సంస్థ ఐబీఎంతో ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకోనుంది. అలాగే, ఏఐ, క్వాంటం టెక్నాలజీలలో పరిశోధన, అభివృద్ధిని ప్రోత్సహించేందుకు యూనిసీసీ సంస్థతో కలిసి 'సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్' ఏర్పాటు చేయనున్నారు. రాష్ట్రంలో క్వాంటం ఏఐ యూనివర్సిటీ ఏర్పాటు కోసం ఎన్ఐఈఎల్ఐటీ సంస్థతో, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ట్యూటర్ కోసం ఐఐటీ మద్రాస్‌తోనూ ప్రభుత్వం ఎంఓయూలు చేసుకోనుంది. ప్రముఖ టెక్ సంస్థ ఎన్విడియా భాగస్వామ్యంతో రాష్ట్రంలో ఏఐ లివింగ్ ల్యాబ్స్ ఏర్పాటుపై కూడా ఈ సదస్సులో కీలక ప్రకటన చేయనున్నారు. రేపు ఉదయం 9:30 గంటలకు జరిగే ప్లీనరీ సెషన్‌లో అసోం ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ, కేంద్ర మంత్రి జితిన్ ప్రసాద, టీసీఎస్ ప్రతినిధులతో కలిసి చంద్రబాబు ప్రసంగిస్తారు. అనంతరం మధ్యాహ్నం 12 గంటలకు ప్రపంచ ఆర్థిక వేదిక (వరల్డ్ ఎకనామిక్ ఫోరం) నిర్వహించే రౌండ్‌టేబుల్ సమావేశంలో కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్, డబ్ల్యూఈఎఫ్ సీఈఓ బోర్కే బ్రెండేతో కలిసి కృత్రిమ మేధస్సు అంశంపై చర్చిస్తారు. ఈ పర్యటనలో భాగంగా యునైటెడ్ కింగ్‌డమ్ ప్రతినిధి బృందంతో పాటు అరామ్కో, అడోబ్, ఆటోడెస్క్ వంటి కంపెనీల అధిపతులతోనూ ముఖ్యమంత్రి విడివిడిగా సమావేశమై రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించడంపై చర్చలు జరుపుతారు. కాగా, ఢిల్లీ పర్యటనకు ముందు ముఖ్యమంత్రి చంద్రబాబు ఇవాళ సాయంత్రం జైపూర్ వెళ్ళారు. కుప్పం ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ ప్రాజెక్టు డైరెక్టర్, ఐఏఎస్ అధికారి వికాస్ మర్మత్ వివాహ వేడుకకు హాజరై, రాత్రికి అక్కడే బస చేస్తారు. శుక్రవారం ఉదయం జైపూర్ నుంచి నేరుగా ఢిల్లీకి చేరుకొని ఏఐ సదస్సులో పాల్గొంటారు.

# కాంగ్రెస్ నెక్స్ట్ జెనరేషన్ నేషనల్ లీడర్‌గా రేవంత్ రెడ్డి..



**న్యూఢిల్లీ/హైదరాబాద్,ఫిబ్రవరి 19 (వార్తాప్రభ) :** ఏడాది కాలంగా జాతీయ స్థాయిలో ఎన్నికల పరంగా కాంగ్రెస్ పార్టీకి పెద్దగా కలిసి రావడం లేదు. హిందీ గడ్డలో గట్టి సవాళ్లు ఎదురవుతున్న తరుణంలో, తెలంగాణలో జరిగిన మున్సిపల్ ఎన్నికల ఫలితాలు ఆ పార్టీకి కొండంత అండగా నిలిచాయి. దాదాపు 1,500 కంటే ఎక్కువ వార్డుల్లో విజయం సాధించి, పట్టణ ఓటర్ల మద్దతును కూడా కూడగట్టడం రేవంత్ రెడ్డి నాయకత్వ పటిమకు నిదర్శనం. ఇదే విషయాన్ని ప్రముఖ జర్నలిస్టు రాజ్ దీప్ సర్దేశాయ్ చెప్పారు. ఇది కేవలం ఒక విజయం మాత్రమే కాదు, సంక్షోభంలో ఉన్న కాంగ్రెస్ కు దక్షిణాది నుంచి లభించిన అతిపెద్ద ఊరటగా ఆయన తేల్చారు.

**రాహుల్-ప్రియాంకల నమ్మకమైన సేనాని..** ఎన్నికల ఫలితాల అనంతరం రేవంత్ రెడ్డి ఢిల్లీకి వెళ్లి ప్రియాంక గాంధీని కలిసి విజయ వివరాలను అందించారు. పార్టీ అధిష్ఠానం వద్ద రేవంత్ రెడ్డికి పెరుగుతున్న ప్రాధాన్యతను ఇది సూచిస్తోంది. ముఖ్యంగా యువతను, పట్టణ ఓటర్లను ఆకర్షించడంలో రేవంత్ అనుసరిస్తున్న వ్యూహాలు జాతీయ నాయకత్వాన్ని ఆకట్టుకుంటున్నాయి. కాంగ్రెస్ జనరేషన్ నెక్స్ట్ లీడర్లలో రేవంత్ రెడ్డి ఇప్పుడు అత్యంత వేగంగా ఎదుగుతున్న నాయకుడిగా ముద్ర వేసుకున్నారు.

**పాలనతో పట్టు బిగించిన రేవంత్ వేవ్..** గతంలో కాంగ్రెస్ అంటే కేవలం గ్రామీణ పార్టీ అనే ముద్ర ఉండేది. కానీ, తాజా మున్సిపల్ ఎన్నికల ఫలితాలతో పట్టణ ప్రాంతాల్లోనూ రేవంత్ వేవ్ కనిపిస్తోంది. రెండేళ్ల పాలనపై ఇది ఒక మినీ ప్రజా తీర్పు గా రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. రాజ్ దీప్ సర్దేశాయ్ అన్నట్లుగా, జాతీయ స్థాయిలో బీజేపీకి వ్యతిరేకంగా ఒక శక్తివంతమైన, దూకుడున్న నాయకత్వాన్ని కాంగ్రెస్ వెతుకుతున్న తరుణంలో రేవంత్ రెడ్డి ఆ లోటును భర్తీ చేస్తున్నట్లు కనిపిస్తోంది.

**జాతీయ రాజకీయాల్లో రేవంత్ ముద్ర..** కేవలం తెలంగాణకే పరిమితం కాకుండా, పొరుగు రాష్ట్రాల ఎన్నికల్లోనూ రేవంత్ రెడ్డిని స్టార్ క్యాంపెయినర్‌గా వినియోగించుకోవడం చూస్తుంటే.. కాంగ్రెస్ ఆయనను ఒక జాతీయ ఆస్తిగా భావిస్తోంది. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు వరుస విజయాలను అందిస్తున్న ఏకైక నాయకుడిగా రేవంత్ రెడ్డి పేరు ఇప్పుడు ఢిల్లీ రాజకీయ వర్గాల్లో బలంగా వినిపిస్తోంది. రాబోయే రోజుల్లో ఏఐసీసీలో కీలక నిర్ణయాలు తీసుకోవడంలోనూ, దక్షిణాది రాష్ట్రాల్లో పార్టీని బలోపేతం చేయడంలోనూ రేవంత్ పాత్ర అత్యంత కీలకం కానుందని ఎక్కువ మంది నమ్ముతున్నారు.

# యువతకు పెద్దఎత్తున ఉద్యోగాల కల్పనే ప్రభుత్వ లక్ష్యం

- అందుకు అనుగుణంగా అధికారులు రూట్ మ్యాప్ రెడీ చేయాలి
- జాబ్ క్యాలెండర్ తోపాటే వర్సిటీల్లో అధ్యాపక పోస్టుల భర్తీకి కసరత్తు
- కోచింగ్ సెంటర్ల నిర్వహణ గురించి సుప్రీం కోర్టు ఇచ్చిన మార్గదర్శకాల అమలు పై మంత్రి లోకేష్ సమీక్ష



**అమరావతి,ఫిబ్రవరి 19 (వార్తాప్రభ) :** రాష్ట్రంలో పెద్దఎత్తున పారిశ్రామిక పెట్టుబడులు వస్తున్న తరుణంలో ఉపాధి కల్పనపైనే యంత్రాంగం దృష్టిపెట్టాలని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. ఉండవల్లి నివాసంలో ఏపీఎస్ఎస్ డీసీ అధికారులతో మంత్రి లోకేష్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ... రాష్ట్రంలో గ్రౌండ్ అయిన పరిశ్రమల్లో ఈ ఏడాది 2లక్షల ఉద్యోగాలు కల్పించాలన్నది ప్రభుత్వ లక్ష్యం, అందుకు అనుగుణంగా అధికారులు రూట్ మ్యాప్ రూపొందించాలని సూచించారు. ఇప్పటికే గ్రౌండ్ అయిన పరిశ్రమల్లో పెద్దఎత్తున యువతకు ఉద్యోగాలు కల్పించడంపై దృష్టిసారించండి. రిలయన్స్ సీబీజీ, జుపిటర్, లారెన్స్ ఫార్మా, హెట్రో డ్రగ్స్ తోపాటు రాష్ట్రంలో కొత్తగా వస్తున్న రెన్యువబుల్ ఎనర్జీ ప్రాజెక్టులకు అవసరమైన నైపుణ్యాలను గుర్తించి యువతకు స్కిల్లింగ్, రీస్కిల్లింగ్ చేపట్టండి. ఇందుకు అవసరమైన కరిక్యులమ్ రూపకల్పనలో ఆయారంగాల్లో పేరుగాంచిన పరిశ్రమల సలహాలను తీసుకోండి. ఇప్పటికే కొన్ని ప్రధాన సంస్థలు నేరుగా స్కిల్ డెవలప్ మెంట్ శిక్షణా కేంద్రాలను నెలకొల్పాయి, వాటిని అధ్యయనం చేసి, అదేతరహాలో ఐటీఐలకు అనుబంధంగా ట్రైనింగ్ సెంటర్ ఏర్పాటు చేసేలా చూడాలని సూచించారు. ప్రతి నియోజకవర్గ కేంద్రంలో మూడునెలలకోసారి నిర్వహిస్తున్న జాబ్ మేళాల ద్వారా యువతకు పెద్దఎత్తున ఉద్యోగాలు లభిస్తున్నాయి, కీ పెర్ఫార్మెన్స్ ఇండికేటర్స్ లక్ష్యాలకు అనుగుణంగా అధికారులు పనిచేయాలని అన్నారు.

**త్వరలో ఏఐ ఆధారిత నైపుణ్యం పోర్టల్ ప్రారంభం..** నైపుణ్యం పోర్టల్ పై మంత్రి లోకేష్ సమీక్షిస్తూ... సాధ్యమైనంత త్వరలో పోర్టల్ ప్రారంభానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. దీనిపై అధికారులు స్పందిస్తూ... ఇందుకు సంబంధించి ఇప్పటికే మాడ్యూల్స్ సిద్ధమయ్యాయి, 25 రంగాలకు సంబంధించి డేటా ఇంటిగ్రేషన్ పూర్తయింది, వాటిలో 1,14,899 ఉద్యోగాలు అందుబాటులో ఉన్నాయి. ఇందులో 3,100 విదేశీ ఉద్యోగాలు కూడా ఉన్నాయి. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పేరొందిన 16మంది రిక్రూటర్స్ కూడా రెడీగా ఉన్నారు. ఇందులో ట్రయల్ బేసిస్ లో ఇప్పటికే 20వేలమందికి పైగా విద్యార్థులు, 60వేలమంది జాబ్ సీకర్స్ కు విజయవంతంగా కీలకమైన ఏఐ ఆధారిత ఇంటర్వ్యూలు నిర్వహించినట్లు అధికారులు తెలిపారు.

**అధ్యాపక పోస్టుల భర్తీపై సమీక్ష..** రాష్ట్రంలోని యూనివర్సిటీలు, ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో అధ్యాపక పోస్టుల భర్తీకి చేపట్టాల్సిన చర్యలపై మంత్రి లోకేష్ అధికారులతో సమీక్షించారు. ఎలాంటి న్యాయపరమైన చిక్కులు లేకుండా గత ఏడాది నిర్వహించిన డీఎస్సీ తరహాలో ఉగాదికి విడుదల చేయబోయే జాబ్ క్యాలండర్ లో అధ్యాపక పోస్టుల నోటిఫికేషన్ కూడా ఇచ్చి, భర్తీకి చర్యలు చేపట్టాలని సూచించారు. రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటు చేయడానికి ముందుకు వచ్చిన విదేశీ యూనివర్సిటీ (ఫారిన్ హయ్యర్ ఎడ్యుకేషన్ ఇనిస్టిట్యూషన్స్) లకు ప్రోత్సాహకాలు, విధివిధానాలపై చర్చించారు. విద్యార్థుల ఆత్మహత్య, మానసిక ఒత్తిడి నివారణకు సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు అనుగుణంగా కోచింగ్ సెంటర్ రెగ్యులేషన్స్ రూపకల్పనపై పబ్లిక్ డొమైన్ ద్వారా ప్రజాభిప్రాయాన్ని తీసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్, ఉన్నత విద్య కమిషనర్ నారాయణ భరత్ గుప్తా, స్కిల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ సీఈవో గణేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.


**మహారాజశ్రీ 7వ అదనపు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, విజయవాడ**

ఒరిజినల్ దావా నెం : 2/2022

మధ్య:-

1. ఈమని కోటిరెడ్డి (మరణించినారు)
2. ఈమని జ్యోతి
3. ఈమని నాగ శాయి దివ్య
4. ఈమని శివ శాయి దివ్య

------వాదులు

మరియు

1. బచ్చు అమర్‌నాధ్
2. రామ తోట రామ్‌జీ
3. రాంపిళ్ళ శివ, తండ్రి రామారావు వయసు 38 సం॥లు డోర్ నెంబర్: 9-30-19/1, పితాని అప్పలస్వామి వీధి, కొత్తపేట, విజయవాడ -1

------ప్రతివాదులు

ఈ పై తెలిపిన వ్యాజ్యములో సదరు పై తెలిపిన కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారము ఇందులోనే 3వ ప్రతివాది ది.26-2-2026న ఉదయం 10.30 గంటలకు స్వయముగా గాని, తన వకీలు ద్వారా గాని హాజరై తమ వాదనలను వినిపించుకొనగలరని, అట్లు కానీ యెడల తనను "ఎక్స్‌పార్టీ"గా సదరు కోర్టు వారు నిర్ణయించి తదుపరి నిర్ణయములు ప్రొసీడింగులను నడపగలరని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

(కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

**వాయిదా తేదీ : 26-02-2026**

ఇట్లు

**కొమ్మినేని భావనారాయణ**
**తాడిబోయిన శ్రీనివాసరావు**

న్యాయవాదులు, కె.తాడేపల్లి, విజయవాడ రూరల్ మండలం



**IN THE COURT OF XIII ADDITIONAL JUDGE AT VIJAYAWADA**

Case no OS 139/2025

Between:

S.Rupa Kala and Other's

---------Plaintiff

D1 : S.Chenchu Lakshmi W/o Late S.Malakonda Swamy D.No.18/261, Adyakshamvari Street, Chinna Bazar, Nellore, Potti Sriramulu Nellore District. A.P.

---------Deffendent

పై నెంబరు కేసులో ప్రతివాది హాజరు నిమిత్తం ది.18-3-2026 నకు వాయిదా అయివున్నది. కావున పైన తెలిపిన వాయిదా తేదీనాడు పై కోర్టునందు ఉదయం గం.10.30ని॥లకు మీరు స్వయంగా గానీ, అడ్వకేట్ గారి ద్వారా గాని హాజరై మీకు యొక్క ఆక్షేపణలు తెలుపుకోవలసియున్నది. లేని యెడల మీకు పరోక్షముగా కోర్టు వారు తీర్మానించగలరు.

**(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)**

**వాయిదా తేదీ : 18-03-2026**

ఇట్లు

**R.V.Rama Krishna** B.A.B.L
Advocate (BBA.VJA)
Cell : 8331044914
Vijayawada.
Date : 18/02/2026



**పాస్‌పోర్టు పోయినది**

ఎన్‌టీఆర్ జిల్లా, విజయవాడ అర్బన్, హనుమాన్‌పేట, వలవలవారి వీధి, డోరు నెం.14-9/1-9 కాపురస్తురాలు ఇనకల్ సుధాకర్ గారి కుమార్తె ఇనకల్ దుర్గ అను నేను హైదరాబాద్‌లో ది.02-07-2014న జారీచేసిన ఒరిజినల్ పాస్‌పోర్టు నెం.ఎల్9548737 మరియు కొన్ని కాగితములు కలిగిన కవర్‌తో ఉన్నటువంటి ఫైల్ ది.13-12-2024వ తేదీన హనుమాన్‌పేట లోని మా ఇంటి వద్ద నుండి గవర్నర్‌పేట లెనిన్ సెంటర్‌కు వెళ్లు సందర్భములో జారి పడిపోయినవి. వెంటనే పరిసర ప్రాంతంలో వెదకిననూ కనిపించలేదు. సదరు పాస్‌పోర్టును ఉపయోగించి, ఎవ్వరైనా ఎటువంటి అన్యాక్రాంతములు జరిపిన యెడల చట్టప్రకారం తీసుకునే యావత్తు చర్యలకు బాధ్యులు కాగలరని తెలియ జేయుచూ, ఎవరికైనా ఒరిజినల్ పాసుపోర్టు దొరికినయెడల నాకు తెలియపరచినచో తగిన పారితోషకం ఇవ్వబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

**సెల్ నెం. 9643360932**


## ఇది బాబు భజన.. అన్నీ తప్పుడు లెక్కలే
# ఏపీ బడ్జెట్‌పై జగన్ విమర్శలు

- ఏపీ బడ్జెట్ అబద్ధాలు, తప్పుడు లెక్కలమయం అని జగన్ విమర్శ
- సూపర్ సిక్స్ హామీలను గాలికి వదిలేశారని ప్రభుత్వంపై ఆరోపణ
- రాష్ట్ర ఆదాయం బాబు అండ్ కో జేబుల్లోకి వెళుతోందని ఘాటు వ్యాఖ్యలు
- సొంత ఆదాయాల వృద్ధిలో ఏపీ 22వ స్థానంలో ఉందని వెల్లడి
- నారా లోకేశ్ పైనా తీవ్ర స్థాయిలో జగన్ ధ్వజం



**తాడేపల్లి,ఫిబ్రవరి 19 (వార్తాప్రభ) :** వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. ఇది ప్రజల బడ్జెట్ కాదని, కేవలం చంద్రబాబు భజన, తప్పుడు లెక్కలతో నిండిన మోసపూరిత పత్రమని ఆయన అభివర్ణించారు. గురువారం తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన ప్రభుత్వ తీరును ఎండగట్టారు. "మోసానికి షర్టు, ప్యాంటు వేస్తే అది చంద్రబాబే. అబద్ధానికి రెక్కలు కడితే అది కూడా చంద్రబాబే" అంటూ జగన్ ఘాటు వ్యాఖ్యలతో ప్రసంగాన్ని ప్రారంభించారు. చంద్రబాబు పాలన "పబ్లిసిటీ పీక్.. పర్ఫామెన్స్ వీక్" అన్న చందంగా ఉందని ఎద్దేవా చేశారు. ఎన్నికల ముందు ఊదరగొట్టిన సూపర్ సిక్స్, సూపర్ సెవెన్ హామీలను మూడు బడ్జెట్‌లలోనూ గాలికి వదిలేసి అన్ని వర్గాల ప్రజలను వెన్నుపోటు పొడుస్తున్నారని ఆరోపించారు. ఆర్థిక లెక్కలన్నీ తప్పుల తడకలేనని జగన్ అంకెలతో సహా వివరించారు. 2024-25లో రూ.1.19 లక్షల కోట్ల ఆదాయం వస్తుందని చెప్పి, వాస్తవానికి రూ.94,937 కోట్లు మాత్రమే రాబట్టారని తెలిపారు. పది నెలల్లో రాష్ట్ర ఆదాయ వృద్ధి కేవలం 4.25 శాతమేనని పేర్కొన్నారు. కాగ్ రిపోర్ట్ ప్రకారం, దేశంలోని 23 రాష్ట్రాల్లో సొంత ఆదాయాల పురోగతిలో ఏపీ చివరి నుంచి రెండో స్థానంలో (22వ ర్యాంక్) ఉందని, ఇది ప్రభుత్వ అసమర్థతకు నిదర్శనమని విమర్శించారు. ఇలాంటి పరిస్థితుల్లో 2026-27 నాటికి ఆదాయం 45% పెరుగుతుందని చెప్పడం హాస్యాస్పదమన్నారు. ప్రభుత్వ అసమర్థత వల్లే రాష్ట్ర ఆదాయం 'బాబు అండ్ కో' జేబుల్లోకి వెళ్తోందని, "దోచుకో.. దాచుకో.. పంచుకో" అనే విధానం అమలవుతోందని జగన్ ఆరోపించారు. అప్పుల వివరాలను బడ్జెట్‌లో చూపించకపోవడం పారదర్శకత లేకపోవడానికి నిదర్శనమన్నారు. మహిళలకు రూ.1,500, నిరుద్యోగ భృతి వంటి హామీలకు నిధుల కేటాయింపు ఏదని ప్రశ్నించారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేశ్ ను లక్ష్యంగా చేసుకుని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ప్రజల డబ్బుతో కొలంబో, ఢిల్లీ అంటూ విమానాల్లో తిరుగుతూ క్రికెట్ మ్యాచ్ లు చూస్తూ, స్టేడియాల్లో జల్సాలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. "రాత్రికి కొలంబోలో ఉంటాడు, మరుసటి రోజు ఉదయం విజయవాడలో ఉంటాడు... సాయంత్రానికి ఢిల్లీ వెళతాడు... అంతా ప్రైవేటు విమానాలే. దేశంలో బాధ్యతాయుతమైన పదవుల్లో ఉన్నవారు ఇలా జల్సాలు చేయడం ఎక్కడైనా ఉందా? చంద్రబాబుకు ఒక విమానం, లోకేశ్ కు ఒక విమానం, పవన్ కల్యాణ్ కు ఓ విమానం... అందరూ గాల్లోనే ఉంటారు. క్రికెట్ మ్యాచ్ చూడాలంటే కొలంబోనే వెళ్లాలా... టీవీలో చూస్తే కనపడదా... నేను కూడా టీవీలోనే చూశాను" అంటూ జగన్ తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు.

# ఫిబ్రవరి 22న భారీ గ్రామీణ డాక్ సేవక్ (జిడిఎస్) సమ్మేళనం

● ఆంధ్రప్రదేశ్ పోస్టల్ సర్కిల్ ఆధ్వర్యంలో ఏర్పాట్లు

**నెల్లూరు, ఫిబ్రవరి 19 (వార్తాప్రభ) :** భారతీయ తపాలా శాఖలో అంతర్భాగమై, గ్రామీణ ప్రాంతాల్లో సేవలందిస్తున్న గ్రామీణ డాక్ సేవక్ (జిడిఎస్) ల అంకితభావాన్ని గుర్తిస్తూ, వారిని సన్మానించాలని కేంద్ర సమాచార మరియు గ్రామీణాభివృద్ధి శాఖ సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్ర శేఖర్ సంకల్పించారు. వారి ఆలోచనలకు అనుగుణంగా ఆంధ్రప్రదేశ్ పోస్టల్ సర్కిల్, ఫిబ్రవరి 22, 2026 న , గుంటూరులో భారీ 'జిడిఎస్ సమ్మేళనం' నిర్వహించనుంది. గ్రామీణ ప్రాంతాల్లో పోస్టల్, బ్యాంకింగ్ మరియు ఇన్సూరెన్స్ సేవలను సామాన్యుడి ముంగిటకి చేరుస్తూ అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ఉద్యోగులకు ఈ వేదికపై ప్రత్యేక పురస్కారాలు అందించి సత్కరించనున్నారు. ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు, కేంద్ర కమ్యూనికేషన్ల శాఖ మరియు ఈశాన్య ప్రాంత అభివృద్ధి శాఖ మంత్రి వర్యులు జ్యోతిరాదిత్య సింధియా మరియు తపాలా శాఖ ఉన్నతాధికారులు ఈ జీడిఎస్ సమ్మేళనంకు హాజరవుతారని తపాలా శాఖ ఒక ప్రకటన లో తెలియజేసింది. ఈ సమ్మేళనం, గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తున్న పోస్టల్ నెట్‌వర్క్‌ను మరింత బలోపేతం చేయడానికి మరియు ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు నేరుగా చేరవేయడానికి, ఒక గొప్ప వేదికగా నిలవనుందని తపాలా శాఖ తన ప్రకటనలో తెలియజేసింది. ఆంధ్రప్రదేశ్ సర్కిల్‌లోని వివిధ విభాగాల నుండి సుమారు తొమ్మిది వేలమంది గ్రామీణ డాక్ సేవక్ లు ఈ సమ్మేళనానికి హాజరుకానున్నారు. ఈ సమ్మేళనం, గ్రామీణ ప్రాంతాల్లో విశిష్ట సేవలందిస్తున్న జిడిఎస్ లను ఉత్తేజ పరచటానికి దోహద పడుతుందని అందరూ భావిస్తున్నారు.


**గ్రామ పంచాయితీ కార్యాలయం - యార్లగడ్డ**
**చల్లపల్లి మండలం**
**టెండరు ప్రకటన**

**రె.క.నెం.02/2026** **తేదీ : 20.02.2026**

కృష్ణాజిల్లా, చల్లపల్లి మండలం, యార్లగడ్డ గ్రామపంచాయితీ ఈ దిగువ తెలిపిన షెడ్యూల్డ్ దాఖలా పనులు చేయుటకు రోజువారీ వేతనంపై కాంట్రాక్టు పద్ధతిపై ది. 01-04-2026 నుండి 31-03-2027 వరకు చేయుటకు అర్హులైన వారి నుండి సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. సదరు టెండర్లను ది.20-03-2026వ తేది మధ్యాహ్నం 2-00 గం.ల వరకు గ్రామపంచాయితీ కార్యాలయంలో పంచాయితీ కార్యదర్శి వారిచే గాని లేక వారి అనుమతి పొందిన వారిచే గాని సీల్డు టెండర్లు స్వీకరించబడును. టెండర్లు నిర్ణీత ధరావత్తు చెల్లించి రశీదును టెండరుకు జతపర్చవలెను. వచ్చిన టెండర్లను అదేరోజు మధ్యాహ్నం 3-30 గం.లకు హజరైన టెండరుదారుల సమక్షంలో తెరువబడును. ఇతర వివరాలు గ్రామపంచాయితీ కార్యాలయం పనిచేయు వేళ్ళల్లో తెలుసుకోనవచ్చును.

| వ.నెం | పని వివరము | చెల్లించాల్సిన డిపాజిట్ |
|---|---|---|
| 1) | యార్లగడ్డ గ్రామపంచాయితీ రక్షిత మంచినీటి పథకం మోటార్లు ఆపరేటర్ ఒక వ్యక్తి సేవలు | రూ. 1,000/- |
| 2) | యార్లగడ్డ గ్రామపంచాయితీ ఏరియాలో వీధి లైట్లు రిపేరు చేయుటకు ఎలక్ట్రిషియన్ ఒక వ్యక్తి సేవలు | రూ.1,000/- |

**నోట్:**

1) సదరు టెండరు విషయంలో గతం లో అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును.
2) గ్రామ పంచాయితీ నిధుల నిల్వలను బట్టి వెతనములు చెల్లించబడును.

సం/- **చెరుకూరి శ్రీనివాసరావు**
**పంచాయితీ కార్యదర్శి**
**గ్రామపంచాయితీ - యార్లగడ్డ**

## సేవలకు అందిస్తున్న పురస్కారాలు

● మార్గదర్శి అవార్డు గ్రహీత ● ఆర్ బి ఎస్ జాతీయ అధ్యక్షులు ● గోటేటి సుబ్రహ్మణ్యేశ్వర రావు



**విస్సన్నపేట,ఫిబ్రవరి 19 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలోని నరసాపురం డాక్టర్ బి.ఆర్ అంబేడ్కర్ ఎస్ సి గురుకుల పాఠశాల టీచింగ్ నాన్ టీచింగ్ సిబ్బందికి ఆర్పిఎస్ జాతీయ అధ్యక్షుడు మార్గదర్శి అవార్డు గ్రహీత గోటేటి సుబ్రహ్మణ్యేశ్వర రావు దుస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామంలో గ్రామ సచివాలయం పారిశుద్ధ కార్మికుల నుండి సన్నాయి మేళం టీం, షామియానా, ఆర్ఎంపిలు, దండోరా , కుమ్మరి, వడ్డెర, రజక, విశ్వబ్రాహ్మణ, నాయి బ్రాహ్మణ,పద్మశాలి, బ్రాహ్మణ,ఉప్పర, రెడ్డి,కాపు, మాదిగ,మాల తదితర సామాజిక వర్గాల పెద్దలకు గ్రామంలో సచివాలయాలు, పాఠశాలలు, రైతు భరోసా కేంద్రాలు, ఆరోగ్య శాఖ విద్యుత్ పశుసంవర్ధక శాఖల ఉద్యోగుల కుటుంబాలకు దుస్తులు అందిస్తున్నట్లు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి మారెపోగు నాగమణి , గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ దంపతులు పాల్గొన్నారు.

## జాతీయ పతకాల విజేత కి గూడవల్లి ఘన సన్మానం



**పెడన,ఫిబ్రవరి 19 (వార్తాప్రభ) :** జాతీయ పతకాల విజేత వరద భీమేశ్వరరావు ను జాతీయ బీసీ సంక్షేమ సంఘం కృష్ణా జిల్లా అధ్యక్షుడు గూడవల్లి కృష్ణార్జునరావు ఆధ్వర్యంలో గురువారం నాడు ఘనంగా సత్కరించారు. ఇటీవల నేపాల్ లో నిర్వహించిన అంతర్జాతీయ వెయిట్ లిఫ్టింగ్ పోటీలలో పాల్గొని 8 గోల్డ్ మెడల్స్,1, సిల్వర్ మోడల్ సాధించి దేశ గౌరవాన్ని ఇనుమడింప చేశారు. ఈ మేరకు పట్టణంలోని వీరభద్రపురంలో ఆయన నివాస గృహంలో జిల్లా మండల,బీసీ నాయకులు భీమేశ్వరావుకు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గూడవల్లి మాట్లాడుతూ భారతదేశానికి తొమ్మిది స్వర్ణ పథకాలను సాధించడం దేశానికి ఎంతో గర్వకారణంగా భావిస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కాలేపు సూరిబాబు, జిల్లా నాయకులు బొర్రా కాశీ విశ్వేశ్వరరావు, నియోజకవర్గ అధ్యక్షులు వీరంకి శ్రీనివాసరావు, టౌన్ అధ్యక్షులు ఇనుముర్తి శ్రీనివాసరావు బళ్ళ.సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

## కొలువు దీరిన గూడూరు పిఎసిఎస్ పాలకవర్గం




**పెడన,ఫిబ్రవరి 19 (వార్తాప్రభ) :** గూడూరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం( పిఎసిఎస్) నూతన పాలకవర్గం గురువారం కొలువుదీరింది.త్రిసభ్య కమిటీ చైర్మన్ గా జనసేన నాయకుడు తలుపుల వెంకటకృష్ణ రావు బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఈయన ఇదే సొసైటీకి చైర్మన్ గా పనిచేయటమే కాకుండా జిల్లా డైరెక్టర్ గా కూడా వ్యవహరించారు. సందర్భంగా మార్కెట్ యార్డ్ చైర్మన్ అనంతలక్ష్మి డీసీఎంఎస్ జిల్లా చైర్మన్ బండి రామకృష్ణ గూడూరు మండల టిడిపి అధ్యక్షుడు గోపి నాగబాబు ప్రముఖ న్యాయవాది బత్తిన హరి రామ్ పలువురు జనసేన టిడిపి నాయకులు పాల్గొన్నారు

## మా సమస్యలు పరిష్కరించాలి






**తిరువూరు,ఫిబ్రవరి 19 (వార్తాప్రభ) :** పట్టణంలో స్థానిక కేడీసీసీ బ్యాంక్ కార్యాలయం ఎదుట తిరువూరు నియోజకవర్గ పరిధిలోని తిరువూరు, గంపలగూడెం, ఎ కొండూరు మరియు విసన్నపేట మండలాల సహకార సంఘాల సిబ్బంది అందరూ ధర్నా మరియు నిరవధిక సమ్మెలో భాగంగా ఈరోజు 4 వ రోజు పాల్గొన్నారు.జీవో నెం 36 అమలు చేయాలని, 2019 నుంచి 2024 వరకు పెండింగ్‌లో ఉన్న పీఆర్సీలను వెంటనే చెల్లించాలని వారు డిమాండ్ చేశారు2019 నుంచి సహకారం సంఘం లో చేస్తున్న ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని కోరారుగ్రాట్యూటీ చట్ట ప్రకారం చెల్లించాలని సహకార సంఘాల ఉద్యోగుల రిటైర్మెంట్ వయస్సు ను 60 నుండి 62 కు పెంచాలని గత 70 రోజుల నుంచి దశల వారీగా ఆందోళనలు మరియు సమ్మె చేస్తున్నామని డిమాండ్స్ అన్ని సాధించే వరకు పోరాడతమని ఈ విధంగానే ఈ సమస్యను పరిష్కారించకపోతే పెద్ద ఎత్తున ఉద్యమిస్తూ త్వరలో ఆమరణ నిరాహార దీక్షకు కూడా పునుకొంటామని APPACS JAC నాయకులు బొల్లినేని రఘురామ్ తెలిపినారు

# శ్రీ తిరుపతమ్మ అమ్మవారి "పుట్టింటి" పసుపు-కుంకుమ బండ్ల వైభవం

**పెనుగంచిప్రోలు,ఫిబ్రవరి 19 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, ఎన్టీఆర్ జిల్లాలోని పుణ్యక్షేత్రం పెనుగంచిప్రోలు. మున్నేరు నది ఒడ్డున వెలసిన శ్రీ గోపయ్య స్వామి సమేత శ్రీ తిరుపతమ్మ అమ్మవారి ఆలయంలో ప్రతి సంవత్సరం నిర్వహించే "చిన్న తిరునాళ్ల మహోత్సవం" శ్రీ గోపయ్య స్వామి సమేత శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానం అంటేనే భక్తికి, ఆచారాలకు నెలవు. పెనుగంచిప్రోలు క్షేత్రంలో జరిగే ఈ "పుట్టింటి" పసుపు, కుంకుమ బండ్ల ఊరేగింపు భక్తుల పాలిట ఒక కన్నుల పండుగ. ఈ ఉత్సవంలో అత్యంత ప్రధానమైన ఘట్టం --- శ్రీ అమ్మవారి పుట్టిల్లుగా అనిగండ్లపాడు గ్రామం నుండి వచ్చే "పుట్టింటి" పసుపు, కుంకుమల బండ్లు.కొల్లావారి వంశీయుల అదృష్టం, శ్రీ అమ్మవారి "పుట్టింటి" మర్యాదలను తీసుకువచ్చే ఆనవాయితీగా వస్తోంది. "పమిడిపాళ్ళ" గోత్రోద్భవులైన శ్రీ కొల్లా శ్రీనివాసరావు - రమాదేవి దంపతులు, మరియు వారి కుటుంబ సభ్యులు కొల్లా కృష్ణ మోహన్ , కొల్లా అశోక్ కుమార్ , కొల్లా రమేష్ వీరి ఇంటి నుండి పుట్టింటి పసుపు, కుంకుమలను తీసుకురావడానికి శ్రీ గోపయ్య స్వామి సమేత శ్రీ తిరుపతమ్మ అమ్మవారి అనుజ్ఞ లభించడం వారి వంశం చేసుకున్న ఎన్నో జన్మల పుణ్యఫలం. కొల్లావారి ఇంట జన్మించి, శ్రీ అమ్మవారి సేవలో భాగస్వాములు కావడం ఆ కుటుంబానికి లభించిన గొప్ప వరం. పసుపు బండ్ల ఊరేగింపు - ప్రత్యేక ఆకర్షణ నిలుస్తుంది,అనిగండ్లపాడు నుండి పెనుగంచిప్రోలు వరకు సాగే ఈ ఊరేగింపు భక్తుల కోలాహలంతో భక్తిభావంతో పరవశించిపోతుంది. విద్యుత్ దీపాల కాంతులతో, రంగురంగుల పూలమాలలతో అత్యంత సుందరంగా అలంకరించిన బండిలో అమ్మవారి పసుపు, కుంకుమలు మార్చి నెల 7 వ తేదీన వస్తాయి.



**సమర్పణ:** ఈ పవిత్ర ద్రవ్యాలను మేళతాళాల మంగళ వాయిద్యాల మధ్య ఊరేగింపుగా తీసుకువచ్చి, ఆలయ ప్రధాన అర్చకుల మర్రే బోయిన గోపి బాబు, ఆలయ ఈ ఓ బి. మగేశ్వర రెడ్డి సమక్షంలో అమ్మవారికి భక్తితో సమర్పించడం జరుగుతుంది. శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానం అధికారులు తగిన జాగ్రత్తలతో శ్రీ తిరుపతమ్మ అమ్మవారి "పుట్టింటి" పసుపు-కుంకుమ బండ్లు తీసుకోని వచ్చే ఏర్పాట్లు చేస్తారు.

**భక్తుల విశ్వాసం - మనోభావాలు..** సకల శుభాల ప్రాప్తి: అమ్మవారికి పుట్టింటి నుండి వచ్చే ఆ పసుపు కుంకుమ బండ్లను దర్శించుకోవడం వల్ల కుటుంబంలో ఉన్న కష్టాలు తొలగి, సుఖశాంతులు, అష్టైశ్వర్యాలు కలుగుతాయని భక్తులు బలంగా నమ్ముతారు.

**స్త్రీలకు సౌభాగ్యం:** ముఖ్యంగా మహిళలు ఈ పసుపు బండ్లను అత్యంత పవిత్రంగా భావిస్తారు. అమ్మవారి కటాక్షంతో దీర్ఘ సుమంగళీ ప్రాప్తం కలుగుతుందని, ముత్తైదువులకు సౌభాగ్యం సిద్ధిస్తుందని మహిళల నమ్మకం. ఆనంద డోలికల్లో భక్తులు: డప్పు వాయిద్యాలు, కోలాటాలు, భక్తి గీతాల మధ్య సాగే ఈ పసుపు బండ్ల ఉత్సవం భక్తులకు ఆధ్యాత్మిక ఉత్సాహాన్ని ఇస్తుంది. ఆ దృశ్యాన్ని చూడటం ఒక అదృష్టంగా భావించి పరవశించిపోతారు. అమ్మవారి పసుపు కుంకుమలు కేవలం మంగళ ద్రవ్యాలు మాత్రమే కాదు... అవి భక్తుల గుండెల్లో కొలువై ఉన్న నమ్మకానికి ప్రతీకలు.

# వ్యవసాయ శాఖ అధికారుల క్షేత్ర సందర్శన

**పెడన,ఫిబ్రవరి 19 (వార్తాప్రభ) :** ఆచార్య ఎన్ జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధిలోని కృషి విజ్ఞాన కేంద్రం ఘంటసాల వ్యవసాయ శాఖ వారు పెడన మండలం నడుపూరు లంకల కలవగుంట గ్రామాలలో మినుము పంటను క్షేత్ర సందర్శన చేశారు. ఇందులో భాగంగా కేవికే సమన్వయ కర్త డా. డి సుధా రాణి ప్రస్తుత కాలంలో మినుములో కాండం గజ్జి ఆశించి మొక్కలు చనిపోతున్నాయి అని యాజమాన్యం కొరకు మెటలాక్సిల్ ం మాంకోజెబ్ మందును 400 గ్రా. ఎకరానికి చొప్పున పిచికారీ రూపంలో కాకుండా నేలను తడిచేలా చూసుకోవాలని రైతులకు సూచించారు. మినుము పంట సాగులో అధిక మోతాదులో సిఫారసు లేని రసాయనాలు వినియోగిస్తున్నారని తద్వారా పురుగులలో పురుగ మందులను తట్టుకునే శక్తి పెంపొందుతుందని తక్కువ ఉధృతి గల పురుగులు అయినటు వంటి పేనుబంక కూడా తీవ్ర నష్టాన్ని కలుగచేసే స్థాయికి చేరుకుంటున్నాయి. కొత్తగా మినుము లో ఎర్రనల్లి ఉధృతి కూడా పెరుగుతుందని తెలిపారు. దోమ మరియు పేనుబంక నివారణకు ఎసిఫేట్ 1.5 గ్రా లేదా అసిటామిప్రిడ్ 0.2 గ్రా. లేదా థయోమిథాక్సమ్ 0.2 గ్రా. లేదా ఇమిడాక్లోప్రిడ్ 0.3 మి.లీ. చొప్పున ఏదైనా ఒకదానిని లీటరు నీటికి కలిపి పిచికారి చేసుకోవాలి. బూడిద తెగులు నివారణ కొరకు మైక్లోబ్యుటానిల్ 1.0 గ్రా. లేదా డైఫెన్ కొనజోల్ 1.0 మి. లీ లేదా హెక్సాకోనాజోల్ 2.0 మి.లీ లేదా ప్రోపికోనాజోల్ 1.0 మి.లీ చొప్పున లీటరు నీటికి కలిపి 10 -- 15 రోజుల వ్యవధిలో అవసరాన్ని బట్టి మందులను మార్చి పిచికారి చేసుకోవాలని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిణి జెన్ని గ్రామ వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు.



# హెల్పింగ్ హాండ్స్ తరఫున సెక్యూరిటీ గా ఆర్థిక సహాయం



**నూజివీడు,ఫిబ్రవరి 19 (వార్తాప్రభ) :** ఆర్జీయూకేటీ నూజివీడు క్యాంపస్ లో సెక్యూరిటీ గార్డుగా విధులు నిర్వహిస్తున్న కొత్త లక్ష్మణకు ఆర్జీయుకేటీ హెల్పింగ్ హాండ్స్ తరఫున 30 వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించారు. విధి నిర్వహణలో ఉండగా అకస్మాత్తుగా అనారోగ్యానికి గురై పెరాలసిస్ బారిన పడిన లక్ష్మణరావుకు సకాలంలో వైద్యం అందించడం వల్ల కోలుకున్నారు. ఈ క్రమంలో ఆర్జీయుకేటి హెల్పింగ్ హాండ్స్ తరుపున ఒక వారం పాటు సేకరించిన 30,000 రూపాయల మొత్తాన్ని 19-2-26 తారీఖున ఆర్జీయూకేటీ రిజిస్ట్రార్ మరియు నూజివీడు క్యాంపస్ డైరెక్టర్ ఆచార్య సంద్ర అమరేంద్ర కుమార్ చేతుల మీదుగా లక్ష్మణకు అందించారు. ఈ కార్యక్రమంలో పరిపాలనాధికారి డా. లక్ష్మణరావుతో పాటు హెల్పింగ్ హాండ్స్ ఫ్యాకల్టీ రఘు, మధు, మరియు డా. శ్రీహరి, హెల్పింగ్ హాండ్స్ విద్యార్థి బృందం, సెక్యూరిటీ సిబ్బంది పాల్గొన్నారు.

# కృష్ణారావుపాలెం సేంద్రియ మేళాకు పటిష్ట ఏర్పాట్లు

-జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ



**విజయవాడ,ఫిబ్రవరి 19 (వార్తాప్రభ) :** ఈ నెల 21న ఎ.కొండూరు మండలం, కృష్ణారావుపాలెంలో భారీస్థాయిలో జిల్లాస్థాయి సేంద్రియ మేళా నిర్వహించనున్నామని.. ఈ కార్యక్రమానికి పటిష్ట ఏర్పాట్లు చేస్తున్నట్లు జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ తెలిపారు. గురువారం జేసీ ఇలక్కియ.. తిరువూరు ఆర్డీవో కె.మాధురితో కలిసి మేళా జరిగే ప్రాంతంలో ఏర్పాట్లపై సమన్వయ శాఖల అధికారులు, భాగస్వామ్య పక్షాలతో సమావేశమయ్యారు. శిక్షణ, అవగాహన కార్యక్రమాలు, స్టాళ్ల ఏర్పాటు, సేంద్రియ వ్యవసాయ ఉత్పత్తుల ప్రదర్శన తదితరాలకు చేస్తున్న ఏర్పాట్లపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జేసీ ఇలక్కియ మాట్లాడుతూ రైతులు, వినియోగదారులు పెద్దఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. సేంద్రియ ఉత్పత్తులపై ప్రజల్లో అవగాహన పెంపొందించడం, సేంద్రియ సాగుపై రైతులకు సామర్థ్య అభివృద్ధి, శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం లక్ష్యంగా జిల్లా ప్రకృతి వ్యవసాయ విభాగం ఆధ్వర్యంలో ఈ మేళాను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ మేళాలో సేంద్రియ ఉత్పత్తుల ప్రదర్శన, విక్రయ స్టాళ్లు ఉంటాయని, సేంద్రియ సాగుకు అవసరమైన ఉత్పాదితాలను కూడా ప్రదర్శించనున్నట్లు తెలిపారు. ప్రకృతి వ్యవసాయ రైతులు, వినియోగదారులు, సంస్థలను ఒకే వేదికపైకి తీసుకొచ్చే లక్ష్యంతో ఈ నెల 22వ తేదీన విజయవాడ ఇందిరాగాంధీ మునిసిపల్ మైదానంలో ప్రకృతి వ్యవసాయ మేళాను నిర్వహించనున్నట్లు జాయింట్ కలెక్టర్ ఇలక్కియ తెలిపారు. కార్యక్రమంలో డీపీఎం వై.శంకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర కల్చరల్ సెల్ చైర్మన్ గా టీ. తాతారావు యాదవ్



**విజయవాడ,ఫిబ్రవరి 19 (వార్తాప్రభ) :** అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర కల్చరల్ సెల్ చైర్మన్ గా ప్రముఖ నాటక రచయిత టీ తాతారావు యాదవ్ ఎన్నికవటం జరిగింది. విజయవాడ ప్రెస్ క్లబ్ లో జరిగిన సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు శంఖా నారాయణ యాదవ్, రాష్ట్ర జనరల్ సెక్రెటరీ పెద్దిబోయిన శ్రీనివాస్ యాదవ్, యువత రాష్ట్ర అధ్యక్షులు ఆలా అనంతరామయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎత్తుకు పైఎత్తులు వేసుకుంటున్న కూటమి నాన్ కూటమి పార్టీలు





**విస్సన్నపేట,ఫిబ్రవరి 19 (వార్తాప్రభ) :** గ్రామీణ ప్రాంతాలలో ప్రతి ఒక్క ఓటును ఒడిసి పట్టుకునేందుకు రాజకీయ పార్టీల నాయకులు ఇటు కూటమి అటు నాన్ కూటమి పార్టీల నాయకులు చాప కింద నీరులా పావులు కదుపుతున్నట్టు విశ్వాసనీయ వర్గాల సమాచారం అందుతుంది. వార్డులు, సిగ్నెట్లు, జడ్పిటిసి ఎంపీపీ గ్రామ సర్పంచుల అభ్యర్థులను సామాజిక వర్గాలపరంగా గెలుపు గుర్రాలను ఎన్నిక చేసుకునేందుకు సామాజిక రాజకీయ ఆర్థిక అంశాలను దృష్టిలో ఉంచు కొని పతక రచన చేస్తున్నట్టు తెలుస్తోంది. గతంలో టిడిపి సాధించు కున్న తెల్ల దేవరపల్లి, నరసాపురం, మారెమండ గ్రామాలతో పాటు మిగిలిన గ్రామ పంచాయతీలు కొండ పర్వ, తాత కుంట్ల, చంద్రుపట్ల, పుట్రెల, చంద్రుపట్ల ఎల్టి , కలగర, కొర్లమండ, వేమిరెడ్డిపల్లి, విస్సన్నపేట తదితర పంచాయతీలను కూడా 20 24 ఎన్నికల జోష్ తో కూటమి పార్టీలు గెలిచేందుకు స్కెచ్ గీస్తున్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. ఒక పార్టీకి చెందిన నాయకులు విజయదశమి, వినాయక చవితి, రంజాన్, క్రిస్టమస్, హోలీ తదితర పండుగ సమయాలలో ఆత్మీయ సమావేశాలను విందు వినోదాలు సంబంధిత సామాజిక వర్గాలతో సంబరాలు జరపటం రాజకీయ నాయకులు బహుమతులు అందజేయటం హిందూ పండుగలకు అన్న ప్రసాద వితరణకు స్పాన్సర్ చేయటం వంటి కార్యక్రమాలను సుదీర్ఘ కాలంగా చేసే వారు కూడా ఉన్నారు. మరోవైపు గతంలో గెలిచిన పంచాయతీల తో పాటు వైసీపీ పట్టు కోల్పోయిన నరసాపురం మారేమండ తెల్లదేవరపల్లి గ్రామపంచాయతీలను కూడా గెలిచేందుకు పోల్ మేనేజ్మెంట్ లో ఉన్న అనుభవాన్ని ఓటర్ నాడిని మిళితం చేస్తూ స్థానిక సంస్థల ఎన్నికల రణరంగంలోకి జనాకర్షణ కలిగిన నాయకులను అంగ బలం, అర్థబలం మరోవైపు ఎన్నారైల మద్దతు కలగలిపిన భరోసాతో సై అంటే సై అన్నట్లు పోటీకి దింపనున్నట్లు తెలుస్తోంది.

# ఈ నెల 24న ఏపీ కేబినెట్ భేటీ

**అమరావతి,ఫిబ్రవరి 19 (వార్తాప్రభ) :** ఏపీ మంత్రిమండలి సమావేశం ఈ నెల 24వ తేదీన జరగనుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన 24వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు వెలగపూడి సచివాలయంలో క్యాబినెట్ మీటింగ్ హాలులో మంత్రిమండలి సమావేశం జరుగుతుంది. ఈ మేరకు సీఎస్ విజయానంద్ నిన్న ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సమావేశానికి సంబంధించి అన్ని శాఖల ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు, ప్రధాన కార్యదర్శులు, కార్యదర్శులు నిర్ణీత ఫార్మెట్ లో తమ ప్రతిపాదనలను 23వ తేదీ ఉదయం 11 గంటల లోపు పంపాలని ఉత్తర్వుల్లో సీఎస్ పేర్కొన్నారు.

# తంగిరాల సౌమ్య పై అసెంబ్లీలో ప్రశంసల వర్షం

● "ఆశలు, భరోసాల పవిత్ర పత్రం" గా బడ్జెట్ కాపీల అభివర్ణన ● రాష్ట్ర బడ్జెట్ పై అసెంబ్లీలో ప్రసంగించిన ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య

●అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్న దార్శనీకుడు చంద్రన్న అంటూ ప్రశంసలు కురిపించిన సౌమ్య

**నందిగామ,ఫిబ్రవరి 19 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ శాసనసభలో 2026-27 బడ్జెట్ చర్చల సందర్భంగా ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య గురువారం ప్రసంగించారు. ఈ సందర్భంగా సౌమ్య మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సహా ఇతర నాయకులను ప్రశంసిస్తూ, బడ్జెట్‌లోని భారీ కేటాయింపులను హైలైట్ చేశారు.రాష్ట్రాన్ని స్వర్ణాంధ్ర వైపు నడిపిస్తున్న ఈ బడ్జెట్‌ను 'ఆశలు, భరోసాల పవిత్ర పత్రం'గా అభివర్ణించారు.సౌమ్య మొదటగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును 'దార్శనికుడు'గా కొనియాడారు.అగాధంలో ఉన్న రాష్ట్రాన్ని ఆకాశం వైపు నడిపిస్తున్నారని పేర్కొన్నారు. అలాగే ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రజల పక్షాన నిలుస్తూ, గ్రామ స్వరాజ్యం ద్వారా ఆత్మగౌరవాన్ని పెంపొందిస్తున్నారని కీర్తించారు.3 లక్షల 32 వేల 205 కోట్ల రూపాయల భారీ బడ్జెట్‌తో గతాన్ని మరిచి, వర్తమానాన్ని చక్కదిద్దుతూ భవిష్యత్తుకు బంగారు బాటలు వేసే విధంగా బడ్జెట్ను రూపొందించిన ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవును ఆమె నిండు శాసనసభలో ప్రశంసలతో ముంచేత్తారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ గారిని "మానవీయ సంబంధాల మూర్తి' గా అభివర్ణించి, రాజకీయాల్లో "హ్యూమన్ టచ్"ను నిరూపిస్తున్నారని, బడ్జెట్ సమావేశాల్లో ఎమ్మెల్యేల కుటుంబాలను ఆహ్వానించి కొత్త ఆత్మీయ సంస్కృతిని తీసుకొచ్చారని పేర్కొన్నారు.మహిళల సాధికారతకు విప్లవాత్మక కేటాయింపులు..ఈ బడ్జెట్‌లో సంఖ్యల కంటే సంకల్పం మరింత ఘనంగా ఉందని సౌమ్య గారు అన్నారు. మహిళల కోసం దాదాపు 91 వేల కోట్ల రూపాయలు కేటాయించడం ఒక విప్లవమని కొనియాడారు.స్త్రీ శక్తి (ఉచిత బస్సు), తల్లికి వందనం, దీపం వంటి



పథకాలు కేవలం సంక్షేమ కార్యక్రమాలు కాక, మహిళా సాధికారతకు గౌరవ కానుకలని వివరించారు. అదేవిధంగా, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాల అభ్యున్నతి కోసం 34,768 కోట్లకు పైగా కేటాయింపులు జరిగాయని పేర్కొన్నారు. ఇది నగదు పంపిణీ కాక, అట్టడుగు వర్గాల సంక్షేమం మరియు అభివృద్ధికి ముందడుగు అని అన్నారు. భారీ కేటాయింపులతో వారి జీవన ప్రమాణాలు పెంచాలన్న ప్రభుత్వ తపన స్పష్టంగా కనిపిస్తుందని చెప్పారు.వ్యవసాయ రంగానికి నూతన జవజీవాలు కూటమి ప్రభుత్వం వ్యవసాయాన్ని 'పవిత్ర కర్తవ్యం'గా భావిస్తుందని సౌమ్య తెలిపారు.వ్యవసాయ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు సారథ్యంలో 53,752.12 కోట్ల రూపాయలు కేటాయించడం రైతు సంక్షేమం పట్ల నిబద్ధతకు నిదర్శనమని కొనియాడారు. త పాలనలో అప్పుల ఊబిలో కూరుకుపోయిన రైతులకు అన్నదాత సుఖీభవ ద్వారా పెట్టుబడి భరోసా కల్పిస్తున్నారని, రైతును నిజమైన రాజును చేసే లక్ష్యంతో ముందుకు సాగుతున్నారని పేర్కొన్నారు.కేవలం పెట్టుబడి సాయమే కాక, ప్రతి ఎకరాకు సాగునీరు అందాలన్న సంకల్పంతో సాగునీటి ప్రాజెక్టుల పునర్నిర్మాణానికి 18,224 కోట్లు వెచ్చిస్తున్నామని చెప్పారు.పోలవరం సహా పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేసి రాష్ట్రాన్ని సుభిక్షం చేయడమే ముఖ్యమంత్రి ధ్యేయమని అన్నారు.

**నవ్యాంధ్ర నిర్మాణంపై పట్టుదల..** అమరావతి మన ఆత్మగౌరవం, పోలవరం మన జీవనాడిలి అని సౌమ్య గారు పేర్కొన్నారు.గత పాలకుల నిర్లక్ష్యంతో ఆగిపోయిన రాజధాని పునర్నిర్మాణానికి 6,000 కోట్లు కేటాయించడం శుభపరిణామమని అన్నారు.సాగునీటి రంగానికి మొత్తం 16,705 కోట్లు వెచ్చిస్తూ, పోలవరం ప్రాజెక్టుకు ప్రత్యేకంగా 6,105 కోట్లు కేటాయించడం ముఖ్యమంత్రి గారి దృఢ సంకల్పానికి నిదర్శనమని కొనియాడారు.ప్రతి రంగానికి భారీ కేటాయింపులు చూస్తుంటే స్వరాంధ్రప్రదేశ్ కలలు సాక్షాత్కరిస్తున్నాయని, మళ్లీ పచ్చని ఆంధ్రప్రదేశ్ కనిపిస్తుందని అన్నారు.బడ్జెట్‌కు భక్తి, నిబద్ధత ఆర్థిక మంత్రి బడ్జెట్‌ను అసెంబ్లీలోకి తీసుకురాక ముందు వెంకటపాలెం శ్రీ వేంకటేశ్వర స్వామి పాదాల చెంత ఉంచి ఆశీస్సులు తీసుకున్నారని సౌమ్య గారు పేర్కొన్నారు. ఇది బడ్జెట్ పట్ల ప్రభుత్వ భక్తి, నిబద్ధతను చాటుతుందని అన్నారు.ఈ బడ్జెట్‌లోని ప్రతి రూపాయి ఒక ఆశ, ప్రతి పైసా ఒక భరోసాలి అని వివరించారు.విచ్ఛిన్నమైన ఆర్థిక వ్యవస్థ నుంచి 'స్వర్ణాంధ్ర-2047' లక్ష్యం వైపు సాగుతున్న ఈ ప్రయాణంలో బడ్జెట్ ఒక మైలురాయి అని, రాష్ట్ర భవిష్యత్తును బంగారుమయం చేసే ఈ బడ్జెట్‌కు మనస్ఫూర్తిగా అభినందనలు తెలియజేస్తున్నట్లు తంగిరాల సౌమ్య తెలిపారు.

వార్తా ప్రభ

హైదరాబాద్

## జిల్లా కేంద్ర గ్రంథాలయానికి రేణుక చౌదరి రూ.10 లక్షల విరాళం

హర్షం వ్యక్తం చేసిన గ్రంథాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఫిబ్రవరి 19 :(వార్తా ప్రభ ప్రతినిధి)** కొత్తగూడెం, జిల్లా కేంద్ర గ్రంథాలయ ప్రహరీ గోడ నిర్మాణం నిమిత్తం రాజ్యసభ సభ్యురాలు రేణుకా చౌదరి రూ.10 లక్షలను విరాళాన్ని అందజేశారు చేశారు. గ్రంథాలయ అభివృద్ధి కోసం సహాయం కోరగా, ఆమె వెంటనే స్పందించి ఈ మొత్తాన్ని అందజేయడం పట్ల గ్రంథాలయ వర్గాలు కృతజ్ఞతలు తెలియజేశాయి. ఈ సందర్భంగ గ్రంథాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబు మాట్లాడుతూ విద్యాభివృద్ధి పట్ల ఉన్న ఆసక్తి, నిరుద్యోగ యువత మరియు విద్యార్థులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని తన వంతు బాధ్యతగా ఈ సహకారం అందించారని తెలిపారు. ప్రహరీ గోడ నిర్మాణంతో గ్రంథాలయానికి భద్రత పెరిగి, పాఠకులకు అనుకూల వాతావరణం ఏర్పడుతుందని పేర్కొన్నారు. అనంతరం కార్యదర్శి కే. కరుణ కుమారి హర్షం వ్యక్తం చేస్తూ రేణుకా చౌదరి ఉదారతకు కొత్తగూడెం ప్రజలు, పాఠకులు రుణపడి ఉంటారని చెప్పారు. ఈ కార్యక్రమం లో ఆఫీస్ ఇంచార్జ్ ఎం. నవీన్ కుమార్, గ్రంథపాలకురాలు జీ. మణి మృదుల,విద్యార్థినీ విద్యార్థులు కూడా ఈ సహాయంపై ఆనందం వ్యక్తం చేశారు.

## ఘనంగా చత్రపతి శివాజీ మహారాజ్ 396 వ జయంతోత్సవం





**శేరిలింగంపల్లి,ఫిబ్రవరి 19 (వార్తాప్రభ):** ఛత్రపతి శివాజీ మహారాజ్ 396వ జయంతి ఉత్సవాల సందర్భంగా మియాపూర్ డివిజన్ న్యూ కాలనీ శివాలయం నుంచి తారానగర్ తుల్జాభవాని ఆలయం వరకు నిర్వహించిన ర్యాలీలో భారీ సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు .కుల,మత, ప్రాంతాలకతీతంగా భక్తులు హాజరయ్యారు .కార్యక్రమంలో బీజేపీ శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇన్చార్జి రవికుమార్ యాదవ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,శివాజీ మహారాజ్ జయంతి కేవలం పుట్టినరోజు వేడుక కాదని,శివాజీ మహారాజ్ గెరిల్లా యుద్ధ తంత్రాన్ని ప్రస్తావిస్తూ,దేశ భద్రతలో తీసుకుంటున్న చర్యలను గుర్తుచేశారు.శివాజీ మహారాజ్ భారత నౌకాదళ పితామహుడని, భారత నౌకాదళ పతాకంలో ఆయన ముద్రను చేర్చడం గర్వకారణమని తెలిపారు. శివాజీ మహారాజ్ ఒక ప్రాంతానికి పరిమితం కాదని, దేశభక్తి,ధర్మబద్ధత ఆయన సందేశమని చెప్పారు.హైందవ స్వరాజ్యం కోసం ధర్మ రక్షణకు ప్రతిజ్ఞ చేసిన మహానుభావుడి విజయోత్సవమని అన్నారు.దేవాలయాలను రక్షించి ధర్మాన్ని నిలబెట్టిన శివాజీ మహారాజ్ ఎల్లప్పుడూ స్ఫూర్తిదాయకుడని పేర్కొన్నారు.ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేపట్టిన కాశీ విశ్వనాథ్ ధామ్, అయోధ్య రామమందిరం వంటి కార్యక్రమాలు కూడా ధర్మ రక్షణలో భాగమని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా,నియోజకవర్గ,డివిజన్ స్థాయి నాయకులు,వివిధ మోర్చాల ప్రతినిధులు,విశ్వ హిందూ పరిషత్,భజరంగ్ దళ్ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా హ్యాట్రిక్ ఎమ్మెల్యే "మాధవరావు" జన్మదిన వేడుక





**శేరిలింగంపల్లి,ఫిబ్రవరి 19 (వార్తాప్రభ):** కూకట్‌పల్లి నియోజకవర్గ హ్యాట్రిక్ శాసనసభ్యుడు ,శేరిలింగంపల్లి నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జి మాధవరం కృష్ణారావు జన్మదిన సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గం చందానగర్‌లో వేడుకలు నిర్వహించారు.మాజీ కార్పొరేటర్ బొబ్బ నవత రెడ్డి ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలతో కలిసి భారీగా కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కృష్ణారావు నాయకత్వంలో శేరిలింగంపల్లి నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ బలోపేతం అవుతోందని పేర్కొన్నారు.రాబోయే జీహెచ్ఎంసీ ఎన్నికల్లో అన్ని సీట్లు గెలుస్తామనే ఆశాభావం వ్యక్తం చేశారు.అనంతరం నాయకులు,కార్యకర్తలకు భోజన విందు ఏర్పాటు చేశారు.వివిధ డివిజన్లకు చెందిన నాయకులు, మహిళలు,కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కన్నుల పండువగా భజన్ సంధ్య







**హైదరాబాద్ :ఫిబ్రవరి 19 :(వార్తా ప్రభ ప్రతినిధి)** అగ్రవంశీ "శ్యామ్ ఫాల్గున మహోత్సవం 2026"ను విజయవంతంగా నిర్వహించింది. శాఖ సభ్యులందరూ ఉత్సాహం, శక్తి మరియు భక్తి భావంతో పాల్గొని కార్యక్రమాన్ని భవ్యంగా విజయవంతం చేయడంలో కీలక పాత్ర పోషించారు. కార్యక్రమం శ్రీ శ్యామ్ బాబా మహారాజా శ్రీ అగ్రసేన్ జీ వారి పూజా కార్యక్రమంతో ప్రారంభమైంది. అనంతరం నిశాన్ యాత్ర, భక్తి భజనల కార్యక్రమం జరిగింది. ప్రధాన గాయకులు శ్రీ పంకజ్ ఓఝా శ్రీ సందీప్ చండక్. కార్యక్రమం చివరలో శ్రీ శ్యామ్ బాబాకు భోగం సమర్పించి ఆర్తితో ముగిసింది. ఈ కార్యక్రమం "హమ్ దో శ్యామ్ ప్రేమీ గ్రూప్, గ్రేటర్ హైదరాబాద్" సహకారంతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపీ ఈటల రాజేందర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయన తన కార్యకర్తలతో కలిసి కార్యక్రమానికి వచ్చి కొంతసమయం భక్తి భావంలో పాల్గొన్నారు. తెలంగాణ అగర్వాల్ సమాజానికి చెందిన పలువురు ప్రముఖ పదాధికారులు, ఇతర శాఖల సభ్యులు కార్యక్రమంలో పాల్గొన్నారు. రూపేష్ అగ్రవాల్ (ఉపాధ్యక్షుడు), వికాస్ కేశన్ (కార్యదర్శి), అగ్రవాల్ సమాజ్ సెంట్రల్ శాఖకు చెందిన వారు హాజరయ్యారు. సమాజానికి చెందిన ప్రముఖ సామాజిక సేవకులు అరుణ్ దకోటియా, దిలీప్ పసారీ , ప్రమోద్ కేడియా, సురేష్ అగ్రవాల్, పహాడీ శ్యామ్ మందిర్ పూజారి కార్యక్రమానికి హాజరై కార్యక్రమాన్ని మరింత శోభాయమానం చేశారు. శాఖ తరఫున అతిథులందరికీ ప్రసిద్ధ వెల్‌నెస్ కోచ్ లక్ష్మణ్ శర్మ , హర్బల్ లైఫ్ వెల్‌నెస్ సెంటర్ ఆధ్వర్యంలో ఉచిత ఆరోగ్య పరీక్షా శిబిరం కూడా నిర్వహించారు. అగ్రవంశీ సికింద్రాబాద్ శాఖ పదాధికారులు అధ్యక్షుడు దీపక్ కుమార్ అగ్రవాల్, ఉపాధ్యక్షుడు అభిషేక్ అగ్రవాల్, కార్యదర్శి అరుణ్ అగ్రవాల్, సంయుక్త కార్యదర్శి కపిల్ గర్గ్, ఖజాంచీ ఏ. అరుణ్ అగ్రవాల్, సలహాదారు అశోక్ చోకాని, కేంద్ర సమితి (కె.ఎస్.) సభ్యులు సునీల్ చోకాని, శశి సింఘల్, కార్యవర్గ సభ్యులు దినేష్ సాబల్కా, రవి గోయెంకా, రాజేంద్ర అగ్రవాల్, సీమ అగ్రవాల్, సచిన్ గోయల్, కుశల్ అగ్రవాల్, శుభ్ అగ్రవాల్, రోహిత్ చోకాని, శ్యామ్ చోకాని, అంకిత్ జాలాన్, శ్యామ్ శరణ్ చోకాని గారు ఈ భజన్ సంధ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

# "అనురాగ్" ప్రత్యేక మానసిక దివ్యాంగుల విద్యార్థుల విహార యాత్ర













**కాప్రా, ఫిబ్రవరి 19 :(వార్తా ప్రభ ప్రతినిధి)** కాప్రా, యెల్లారెడ్డి గూడ లో కల అనురాగ్ ప్రత్యేక మానసిక దివ్యాంగుల పాఠశాల విద్యార్థులు మానసిక ఉల్లాసానికి చిలుకూరు నందు కల డ్రీం వ్యాలీ రిసార్ట్ నకు ఉదయం 9.00 గంటలకు ఎంతో ఉత్సాహంగా ప్రైవేట్ డీలక్స్ బస్సు మరియు స్కూల్ బస్సుల యందు 100 మంది విద్యార్థులతో మరియు సిబ్బంది తో బయలు దేరారు . విద్యార్థులు మార్గ మద్యములో ఎంతో ఉత్సాహంగా ఉల్లాసంగా ఆట పాటలతో చిందులు వేశారు . డ్రీం వ్యాలీ రిసార్ట్ డైరెక్టర్ బి . జ్ఞాన దేవ్ మరియు సిబ్బంది ఎంతో ఆదరంగా స్వాగ తించి వెల్కమ్ డ్రింక్ లను అందరికి అందించారు .అనంతరం విద్యార్థులు స్కిప్పింగ్ , ఫుట్బాల్ , స్వింగ్ , సీసా , స్లయిడ్ , మెర్రి గో రౌండ్ ,రైన్ డాన్స్ మరియు టెన్నికాయిట్ మొదలయిన ఆట పాటలతో ఎంతో ఉల్లాసంగా గడిపారు . ఈ సందర్భముగా అందరికి మధ్యాహ్న భోజనమును డైరెక్టర్ బి . జ్ఞాన దేవ్ అందించినం దులకు "డాక్టర్ రామ్" కృతజ్ఞతలను తెలిపారు .ఇలాంటి కార్యక్రమముల వలన సమాజములో మానసిక దివ్యాంగుల కు సాంగికరణ ద్వారా సమాజములో గౌరవము మరియు ఆక్సెప్టెన్సీ పెరుగు తుందని తెలిపారు .మరియు ఇటువంటి ఆక్టివిటీస్ ఆటిజం పిల్లలలో సెన్సారీ ఇంటిగ్రేషన్ కు దోహద పడకలవని తెలిపారు . ఈ కార్యక్రమానికి సహాయ సహకారాలందించిన అందరికి "అనురాగ్" తరపున కృతజ్ఞతలను తెలిపి జ్ఞాపికను పిల్లలతో ప్రింట్ చేసిన దానిని డైరెక్టర్ బి . జ్ఞాన దేవ్ కు ప్రిన్సిపాల్ అందచేశారు .

## స్కూల్ విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేసిన గొట్టుముక్కల పెద్ద భాస్కరరావు





**కూకట్ పల్లి, ఫిబ్రవరి 19(వార్తాప్రభ):** బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కల పెద్ద భాస్కర్ రావు ఆధ్వర్యంలో, కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు జన్మదిన వేడుకలు, (248) డివిజన్ పరిధిలోని ప్రగతి నగర్ జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాల (ప్రైమరీ స్కూల్) దగ్గర, ఈ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా,121 కూకట్ పల్లి డివిజన్ మాజీ కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ రావు, 122 వివేకానంద డివిజన్ మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు వచ్చి ఆంజనేయ స్వామి గుడిలో పూజలు నిర్వహించారు, అనంతరం కేకు కట్ చేసి స్కూల్ విద్యార్థిని, విద్యార్థులకు పుస్తకాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి డివిజన్ అధ్యక్షులు లక్ష్మీనారాయణ,సీనియర్ బిఆర్ ఎస్ నాయకులు టి.నర్సింలు, ప్రగతి నగర్ మాజీ అధ్యక్షులు గణపతి,మాచర్ల భద్రయ్య,కాసిం యాదవ్,పరమేష్ గౌడ్,రాములు,బిఆర్ఎస్ నాయకులు,మహిళలు, కార్యకర్తలు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు జన్మదిన వేడుకలు.

**కూకట్ పల్లి, ఫిబ్రవరి 19(వార్తాప్రభ):** కూకట్ పల్లి వై జంక్షన్ అంబేద్కర్ సర్కిల్ దగ్గర కూకట్ పల్లి ఎస్సీ సెల్ అధ్యక్షులు బొట్టు విష్ణు ఆధ్వర్యంలో కూకట్ పల్లి నియోజకవర్గం హ్యాట్రిక్ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించినారు. ఈ సందర్భంగా సీనియర్ టిఆర్ఎస్ నాయకురాలు ఎడ్ల కవిత మాట్లాడుతూ అనునిత్యం ప్రజల మధ్య ఉంటూ ప్రజా సమస్యలే పరిష్కార దేంగా పనిచేస్తున్న కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో శారద,సుమ, దగ్గుపాటి వెంకటేష్,లక్ష్మణ్, బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మార్కండేయ స్వామి, సంతాన నాగ దేవత అమ్మవారి విగ్రహా వాన ప్రతిష్టాపన మహోత్సవం





**శేరిలింగంపల్లి,ఫిబ్రవరి 19 (వార్తాప్రభ):** శ్రీశ్రీశ్రీ మాధవానంద సరస్వతి స్వామి వారి దివ్య ఆశీస్సులతో శ్రీ షిర్డీ సాయినాథ,మార్కండేయ స్వామి మరియు సంతాన నాగదేవత అమ్మవారి విగ్రహ ప్రాణ ప్రతిష్టాపన మహోత్సవం ఘనంగా నిర్వహించబడింది. మహోత్సవంలో భాగంగా రెండో రోజున వేద పండితుల మంత్రోచ్చారణల నడుమ స్థాపిత దేవతల అర్చనలు,మహా చండీ హోమం,స్థాపిత దేవత మరియు మూల మంత్ర హోమాలు, పంచామృత ఆదివాసం,108 కలశాలతో మహా స్నపనం,విశేష ఆరాధనలు నిర్వహించారు.ఈ కార్యక్రమాలను శేరిలింగంపల్లి మాజీ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ కుటుంబ సమేతంగా భక్తి శ్రద్ధలతో నిర్వహించారు.పవిత్ర వేడుక సందర్భంగా భక్తులకు అన్నదానం ఏర్పాటు చేయడంతో పాటు వేద పండితులకు పూజలు చేసి భోజనాలు సమర్పించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ,పూజా కార్యక్రమాల ద్వారా సాధారణ విగ్రహం ఆరాధనీయ దేవతా స్వరూపంగా మారుతుందని విశ్వసిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు,స్థానికవాసులు, భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## నాణ్యతా ప్రమాణాలు కచ్చితంగా పాటిస్తూ త్వరితగతిన అభివృద్ధి పనులు పూర్తి చేయండి

గుత్తేదారులకు, అధికారులకు కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి ఆదేశం



**శేరిలింగంపల్లి,ఫిబ్రవరి 19 (వార్తాప్రభ):** శేరిలింగంపల్లి నియోజకవర్గం, గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని రాయదుర్గం గ్రామంలో రూ.48 లక్షలతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులను గచ్చిబౌలి మాజీ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి కాలనీ వాసులు,జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ అధికారులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ నాణ్యతా ప్రమాణాలు కచ్చితంగా పాటిస్తూ,లెవెల్స్ సరిచూసుకుని పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.అనంతరం కాలనీ వాసులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు.ప్రజలకు మెరుగైన మౌలిక వసతుల కల్పనకే ప్రాధాన్యత ఇస్తున్నామని,ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చే దిశగా అభివృద్ధి పనులు కొనసాగిస్తున్నామని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి అధికారులు,స్థానిక నాయకులు,కాలనీ వాసులు పాల్గొన్నారు.

## హిందూ ధర్మ పరిరక్షణకు విశేష కృషి చేసిన చత్రపతి శివాజీ.

ఘన నివాళులు అర్పించిన బాలింగ్ గౌతమ్ గౌడ్



**శేరిలింగంపల్లి,ఫిబ్రవరి 19 (వార్తాప్రభ):** :ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా హఫీజ్‌పేట్ డివిజన్ పరిధిలోని సాయినగర్‌లో వేడుకలు ఘనంగా నిర్వహించారు.కార్యక్రమానికి యువ నాయకుడు బాలింగ్ గౌతమ్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై శివాజీ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం జెండా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, హిందూ ధర్మ పరిరక్షణ కోసం శివాజీ మహారాజ్ చేసిన కృషి విశేషమని కొనియాడారు.మొఘల్ సామ్రాజ్యానికి వ్యతిరేకంగా పోరాడి హిందవి స్వరాజ్యాన్ని స్థాపించిన వీరుడని పేర్కొన్నారు.మహిళల గౌరవాన్ని కాపాడిన మహోన్నత నాయకుడిగా ఆయన నిలిచారని తెలిపారు.శివాజీ మహారాజ్ జీవితం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని అన్నారు.ఈ కార్యక్రమంలో రంజిత్ నాయి, కృష్ణ ముదిరాజ్,శంకర్ రెడ్డి, శ్రీధర్ గౌడ్,శ్రీహరి,మల్లేష్, రాందేవ్, యేగేష్,అజయ్ తదితరులు,కాలనీ వాసులు, యువత అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎడిటోరియల్

## అక్కడ ఎంపీలకు పెన్షన్లు రద్దు...భారత్ లోనూ చర్చ !

రాజకీయం అంటే సేవా భావం. ప్రజా సేవకు ఈ రంగాన్ని ఎంచుకుంటారు. గతంలో అంతా అలాగే వచ్చేవారు. అలా వచ్చిన వారు ఎవరూ ఆగర్భ శ్రీమంతులు కారు, అయినా అవినీతికి పాల్పడలేదు. అదే సమయంలో వారు ఏ రకమైన జీత భత్యాలను పెద్దగా ప్రభుత్వం నుంచి కోరుకోలేదు. కానీ రాను రానూ ప్రజా ప్రతినిధులకు జీత భత్యాలు పెరిగాయి. వారికి ఇతర సదుపాయాలను కూడా పెంచుతున్నారు. దాంతో రాజకీయాల్లో ఉన్న వారి పని బాగుంది, తమకేంటి అని జనాలు అనుకునే స్థితి ఏర్పడింది. ఇది రాజకీయ నేతల మీద వ్యతిరేకతను పెంచుతోంది. ఎవరైనా ఎంపీగా లేదా ఎమ్మెల్యేగా ఒక్కసారి చేస్తే చాలు వారికి జీవిత కాలం పెన్షన్ లభిస్తుంది. అది కూడా కాలానుగుణంగా పెరుగుతూ వస్తుంది. అదే మూడున్నర దశాబ్దాలు పనిచేసినా పెన్షన్ సక్రమంగా రాని వారు ఉన్నారు. ప్రైవేట్ బతుకుల వారు అయితే ఇక ఇంతే సంగతులు. మన దేశంలో ఒకసారి ఎంపీ అయితే జీతంతో ఎంత అంటే అక్షరాలా లక్షా ఇరవై నాలుగు వేల రూపాయలు. ఇక జీతంతో పాటుగా భత్యాలు ప్రతీ రోజూ చెల్లిస్తారు. అలాగే ఉచితంగా ప్రయాణాలు, సబ్సిడీ మీద నివాసం, వీటితో పాటు నియోజకవర్గ నిధులు ఇస్తున్నారు. పదవీ విరమణ చేస్తే ఆ ఎంపీకి 31 వేల రూపాయలు పెన్షన్ అందుతోంది. అలాగే అయిదేళ్ళకు మించి ఆ పదవిలో ఉంటే ప్రతీ ఏడాది అదనంగా 2,500 వంతున అలా పెరుగుతూ ఉంటుంది. ఇక ఎమ్మెల్యే ఎంపీ ఇలా వేరు వెరుగా చేస్తే వేరు వేరు పెన్షన్లు కూడా ఇస్తున్నారని అంటున్నారు. వీటికి అధిక మొత్తం ఖర్చు అవుతోంది అన్నది జనంలో ఉన్న భావన. అయితే దక్షిణాసియా దేశాలలో మొదట అతి కీలకమైన నిర్ణయాన్ని శ్రీలంక తీసుకుంది. కొన్నాళ్ళ క్రితం శ్రీలంక ఆర్థికంగా ఎంత ఇబ్బంది పడిందో అందరికీ తెలుసు. ఆర్ధికంగా పెను సంక్షోభంలోకి నెట్టబడింది. ఆ నేపధ్యంలో రాజకీయ నేతలకు అందిన సదుపాయాల మీద సాధారణ జనం మండిపోయారు. దీంతో వారంతా ఈ డిమాండ్ ని తెచ్చారు. ప్రజా ప్రతినిధులకు భత్యాలు జీతాలు ఎందుకు అని కూడా ప్రశ్నించారు. అయితే ఈ క్రమంలో శ్రీలంక అధ్యక్ష పదవికి రాజీజామా చేసిన రాజపక్స తరువాత కొత్త అధ్యక్షుడు అనుర కుమార దిస్సనాయకే దీని మీద పూర్తి దృష్టి పెట్టారు. ఇక ఆయన నాయకత్వంలో వామపక్ష ప్రభుత్వం తాము అధికారం చేపట్టాక ఎంపీల పెన్షన్లు రద్దు చేస్తామని హామీ ఇచ్చింది. దాని ప్రకారం ఇపుడు అక్కడ పెన్షన్లు రద్దు చేసి విప్లవాత్మకమైన నిర్ణయం తీసుకున్నారు. ఇక శ్రీలంక పార్లమెంట్ లో మంచి మెజారిటీతో ఎంపీల పెన్షన్ రద్దు బిల్లుని ఆమోదించారు. మొత్తం 225 మంది సభ్యులు ఉన్న పార్లమెంట్ లో 154 ఓట్ల మెజారిటీ ఈ బిల్లు ఆమోదం పొందింది. ఇది తొందరలోనే చట్టంగా మారనునిద్. దాంతో ఎంపీలకు అక్కడ పెన్షన్లు కట్ అవుతాయన్న మాట. మరి భారత్ లో పరిస్థితి ఏంటి అన్న చర్చ కూడా వస్తోందిపుడు. ప్రజా సేవకులకు ఎందుకు : రాజకీయాల్లోకి వచ్చిన వారు ప్రజా సేవకే కదా అన్న మాట ఉంది. మళ్ళీ వారికి జీవిత కాలం పెన్షన్, వారి తరువాత జీవిత భాగస్వామికి పెన్షన్ ఇవ్వడం వల్ల ఆర్థికంగా ఖజానా భారం అంటున్న వారూ ఉన్నారు ప్రతీ అయిదేళ్ళకు కొత్త ప్రజా ప్రతినిధులు వస్తారు. అలా చూసుకుంటే ఏ ఏటికి ఆ ఏడు భారం పెరిగిపోతోంది అన్న చర్చ కూడా ఉంది. అయితే అందరూ ధనవంతులు కాదు కదా కొందరు నిస్వార్ధంగా రాజకీయాల్లోకి వచ్చి ప్రజా సేవ చేసి ఏమీ మిగుల్చుకోవడం లేదు అన్న చర్చ ఉంది. అయిత అత్యధిక శాతం మంది మాత్రం చూస్తే బాగానే ఉంటున్నారు కాబట్టి ఈ పెన్షన్లు రద్దు చేయడమే మార్గం అన్నది పెద్ద చర్చగా ఉంది. చూడాలి మరి ఏమి జరుగుతుందో. కేవలం భారత్ లోనే కాదు, పాకిస్థాన్, బంగ్లాదేశ్ వంటి చోట్ల సైతం ఆర్ధిక భారాలు పెరిగిపోతున్నాయి. మరి వారు తగ్గించుకునేందుకు శ్రీలంక రూట్లో వెళ్తారా అన్నది కూడా ఉంది.

## ఆయుష్ ఆసుపత్రి శాశ్వత భవనానికి శంకుస్థాపన

**ఇబ్రహీంపట్నం ఫిబ్రవరి 19 (వార్తా ప్రభ ప్రతినిధి):** కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలోని బి-కాలనీలో ఆయుష్ ఆసుపత్రి శాశ్వత భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. గత 30 సంవత్సరాలుగా కొండపల్లిలో ఆయుష్ ఆసుపత్రికి శాశ్వత భవనం లేకపోవడం ప్రజలకు ఇబ్బందికరంగా మారింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జనసేన పార్టీ మైలవరం నియోజకవర్గ ఇన్చార్జ్ అక్కల రామ్మోహన్రావు (గాంధీ) కొండపల్లి పురపాలక చైర్మన్ మరియు ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి చిట్టిబాబు హాజరై శంకుస్థాపన చేశారు. జాతీయ ఆయుష్ మిషన్ ఆధ్వర్యంలో రూ.30 లక్షలు మంజూరు చేయబడినట్లు వెల్లడించారు.నిర్మించబడనున్న ఈ ఆసుపత్రిలో ఫార్మసీ, ల్యాబ్ సౌకర్యం మరియు ఇతర ప్రాథమిక వసతులు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు

## జాగ్రత్త!అవసరం




వదులుకోకు ఎప్పుడు
వచ్చిన అవకాశము
చేజారితే మాత్రము
బ్రతుకులోన నష్టము
నమ్ముకో కష్టాన్ని
వంచాలి కాయాన్ని
ఖచ్చితమే ఫలితము
అక్షరాల సత్యము
తరిమికొట్టు గర్వాన్ని
వెంబడించు వినయాన్ని

బ్రతుకిక సుఖమయము
గైకుంటే విజయాన్ని
కఠినమైన వాక్కులు
బాధపెట్టు మనసులు
జాగ్రత్త నోటితో
తుచ్ఛమైన వాటితో

**-గద్వాల సోమన్న,**
గణితోపాధ్యాయుడు, ఎమ్మిగనూరు,సెల్:9966414580

# నిబంధనల మేరకు జర్నలిస్టులకు అక్రెడిటేషన్

**- జీవోఎంఎస్ నెం.84 ప్రకారం జిల్లాలో తొలి విడత 742 కార్డుల జారీ - జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**





**విజయవాడ పశ్చిమ ఫిబ్రవరి 19 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ప్రభుత్వ నిబంధనలను అనుసరించి జిల్లాలో అర్హత ప్రమాణాలున్న జర్నలిస్టులకు అక్రెడిటేషన్ కార్డులు మంజూరు చేస్తున్నామని, తొలి విడత 742 కార్డులను జారీచేసి, పంపిణీ చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్, జిల్లా మీడియా అక్రెడిటేషన్ కమిటీ (డీఎంఏసీ) ఛైర్మన్ డాక్టర్ జి.లక్ష్మీశ తెలిపారు.ఎన్టీఆర్ జిల్లా కలెక్టరేట్ శ్రీ ఏవీఎస్ రెడ్డి హాల్లో కలెక్టర్ లక్ష్మీశ గురువారం ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులకు మంజూరైన అక్రెడిటేషన్ కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ జర్నలిస్టుల అక్రెడిటేషన్ కార్డుల కాలపరిమితి పూర్తయినందున నూతన అక్రెడిటేషన్ కార్డుల మంజూరుకు జీవోఎంఎస్ నెం.84లోని నిబంధనలు, మార్గదర్శకాల మేరకు జిల్లాస్థాయి కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వ నిబంధనల మేరకు అక్రెడిటేషన్ కార్డుల కోసం జర్నలిస్టులు చేసుకున్న దరఖాస్తులను సమగ్రంగా పరిశీలించిన అనంతరం తొలి విడతగా 742 అక్రెడిటేషన్ కార్డులు జారీకి డీఎంఏసీ ఆమోదం తెలిపిందన్నారు. అక్రెడిటేషన్ మంజూరైన జర్నలిస్టులకు అక్రెడిటేషన్ కార్డులను పంపణీ చేస్తున్నామని 2027, డిసెంబర్ వరకు అమల్లో ఉంటాయన్నారు. ప్రతి దరఖాస్తును నిష్పాక్షికంగా పారదర్శకంగా పరిశీలించి, అర్హత ఉన్న వారికి కార్డులు మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. మిగిలిన దరఖాస్తులను కూడా పరిశీలించి త్వరలోనే తదుపరి విడతలో కార్డులు జారీచేస్తామని తెలిపారు. ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిలా ఉంటూ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల వివరాలను చేరవేయడంలో మీడియా పాత్ర కీలకమైందన్నారు. జిల్లా అభివృద్ధిలో ప్రభుత్వ యంత్రాంగానికి సూచనలు సలహాలు అందిస్తూ ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవడంలో పారదర్శకమైన సేవలు అందించడంలో సహకరించాలని ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ కోరారు. అక్రెడిటేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో డీఐపీఆర్వో కేవీ రమణరావు, డివిజనల్ పీఆర్వో కె.రవి, ఆడియో విజువల్ పర్యవేక్షకులు వి.వి.ప్రసాద్, డీమ్యాక్ సభ్యులు, ఉప కార్మిక కమిషనర్ జి.ధనలక్ష్మి, పి.నాగమల్లేశ్వరరావు, కలిమిశ్రీ, యేమినేని వెంకట రమణ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు లయన్స్ క్లబ్ ఉచిత కళ్ళజోళ్ళ పంపిణీ అభినందనీయం

**ప్రముఖ పారిశ్రామిక వేత్త ఆకుల శ్రీనివాస్ కుమార్ ప్రశంసలు**





**విజయవాడ పశ్చిమ ఫిబ్రవరి 19: (వార్తా ప్రభ ప్రతినిధి)** విద్యార్థులకు ఉచితంగా నేత్ర పరీక్షలు చేసి వారికి కళ్ళజోళ్లను సైతం ఉచితంగా అందిస్తున్న లయన్స్ క్లబ్ సేవలు ప్రశంసనీయమని ప్రముఖ పారిశ్రామికవేత్త ఆకుల శ్రీనివాస్ కుమార్ కొనియాడారు. లయన్స్ క్లబ్ ఆఫ్ విజయవాడ ఈస్ట్ ఆధ్వర్యంలో కొత్తపేట నెహ్రూ బొమ్మ సెంటర్లో గల భారతీయ విద్యానికేతన్ స్కూల్లో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా 50 మంది విద్యార్థిని విద్యార్థులకు ఉచితంగా కళ్ళజోళ్లను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆకుల శ్రీనివాస్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు తమ కంటిచూపు పట్ల జాగ్రత్తలు వహించాలని అన్నారు. విద్యార్థులు చక్కగా చదివి రాణించాలని, సెల్ ఫోన్ల పట్ల ఆకర్షితులు కావద్దని ఆయన విద్యార్థులకు హితవు చెప్పారు. డాక్టర్ అగర్వాల్ హాస్పిటల్స్ సౌజన్యంతో ,లయన్స్ క్లబ్ ఆఫ్ విజయవాడ జూబ్లీ విజన్ కేర్ క్యాబినెట్ ప్రతినిధి యర్రంశెట్టి శ్రీనివాసరావు మార్గదర్శకత్వంలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో క్లబ్ పాస్ట్ డిస్టిక్ గవర్నర్ డి. గోపీనాథ్, శివరామ్, అల్లం పూర్ణచంద్రరావు, కొరగంజి భాను, దొడ్ల రాజా, పోతిన ప్రకాశ్, గోలి లక్ష్మీ కాంత్, పొట్నూరి రాజా తదితరులు పాల్గొన్నారు.

# పశ్చిమ ఎంపీ కేశినేని శివనాథ్ క్యాంప్ కార్యాలయంలో ఆటోల పంపిణీ కార్యక్రమం


**ఎంపీ కేశినేని శివనాథ్ తన సొంత నిధులతో పశ్చిమ నియోజకవర్గం లో ముగ్గురు ఆటో కార్మికులకు మూడు ఆటోలు పంపిణీ**






**విజయవాడ పశ్చిమ ఫిబ్రవరి 19 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఆటో కార్మికులకు ఆటోలు పంపిణీ చేసిన మాజీ ఎమ్మెల్సీ బుద్ధా వెంకన్న, దూదేకుల ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ నాగుల్ మీరా, ఉమ్మడి కృష్ణా జిల్లాల గ్రంథాలయ చైర్మన్ ఎమ్.ఎస్ బేగ్, రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి ఫతావుల్లాహ్ లు ఆటో డ్రైవర్లు జీవనం సుఖసంతోషాలతో వుండాలని ఆకాక్ష వ్యక్తం చేశారు.సితార జంక్షన్ లోని టి.ఎన్.టి.యు.సి అనుబంధ సంస్థ విజయదుర్గా గూడ్స్ ఆటో ఓనర్స్ డ్రైవర్స్ అసోసియేషన్ కి చెందిన ముగ్గురు కార్మికులకు మూడు ఆటోలు పంపిణీ చేశారు.ఆటోలు అందుకున్న కార్మికులు 44వ డివిజన్ కి చెందిన తమ్మ పవన్ కుమార్, 45వ డివిజన్ కి చెందిన చింత వెంకట నారాయణ, ఎమ్.డి జాఫర్ భాష ఉన్నారు. ఈ సందర్భంగామాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న మాట్లాడుతూఆటో నడుపుతూ జీవించే ఆటోడ్రైవర్లకు ఎంపీ కేశినేని శివనాథ్ తన సొంత నిధులతో అండగా నిలబడ్డారుఎంపీ కేశినేని శివనాథ్ సహకారంతో పశ్చిమ నియోజకవర్గంలో మూడు ఆటోలు పంపిణీ చేయటం జరిగింది. ఎంపీ కేశినేని శివనాథ్ అందించిన సాయాన్ని ఆటో డ్రైవర్లు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.పేదరికం లేని సమాజం నిర్మించాలన్నదే సీఎం చంద్రబాబు లక్ష్యమన్నారు.సీఎం చంద్రబాబు లక్ష్యం స్పూర్తి ఎంపీ కేశినేని శివనాథ్ పలు సేవ కార్యక్రమలు సొంత నిధులతో చేస్తున్నారన్నారు.ప్రజాస్వామ్య వ్యవస్థలో తప్పు ఎవరు చేసిన శిక్ష పడుతుంది.అంబటి రాంబాబు చేసింది ముమ్మాటికి తప్పే..తప్పు చేశాడు కాబట్టే రాజమండ్రి జైలు కి వెళ్లాడని ఎద్దేవా చేశారు.దూదేకుల ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ నాగుల్ మీరా మాట్లాడుతూ.....ఎంపీ కేశినేని శివనాథ్ ఆటోల పంపిణీ తో అద్భుతమైన కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు ఆటో కార్మికులకు చేయూత నిచ్చేందుకు ఎంపీ కేశినేని శివనాథ్ తన సొంత నిధులతో ఆటో కార్మికులను ఆదుకున్నారు. కార్మికులకు అండగా నిలబడిన ఎంపీ కేశినేని శివనాథ్ కు కార్మిక వర్గం తరుపున పలువురు తెదేపా నాయకులు ధన్యవాదాలు తెలిపారు. ఎంపీ కేశినేని శివనాథ్ విద్య, వైద్య పరంగానే కాకుండా ఎన్నో సేవ కార్యక్రమాలు చేస్తూ ప్రజలకు అండగా నిలబడుతున్నారు.ఎంపీ కేశినేని శివనాథ్ పార్లమెంట్ నియోజకవర్గంలోని ఏడు నియోజకవర్గాల నాయకులకు, ప్రజలకు అండగా వుంటున్నారు.తెలుగుదేశం పార్టీ నైతిక సిద్ధాంతం పేదవారికి అండగా వుండటం అదృష్టం అన్నారు .ఈ సందర్భంగా ఉమ్మడి కృష్ణా జిల్లాల గ్రంథాలయ చైర్మన్ ఎమ్.ఎస్ బేగ్, రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి ఫతావుల్లాహ్ లు మాట్లాడుతూ.....విజయవాడ పార్లమెంట్ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు ఎంపీ కేశినేని శివనాథ్ నిరంతరం కష్టపడుతున్నారుకులాలు మతాలకు అతీతంగా పేద వారిని ఆదుకుంటున్నారని పలువురు కొనియాడారు.

# మంత్రులచే టీటీడీ బిసి ఉద్యోగుల సంఘం డైరీ ఆవిష్కరణ





**తిరుపతి : ఫిబ్రవరి 19 :(వార్తా ప్రభ ప్రతినిధి)**తిరుమల తిరుపతి దేవస్థానాలుకు చెందిన బీసీ ఉద్యోగుల సంఘం రూపొందించిన 2026 సంవత్సర డైరీను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం దేవాదాయ శాఖ మంత్రి అనం రామనారాయణ రెడ్డి మరియు రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్ గురువారం స్థానిక సచివాలయంలో ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సంఘ ప్రధాన కార్యదర్శి గంగా రాజ్‌కుమార్ యాదవ్ మాట్లాడుతూ టీటీడీ ఉద్యోగుల సంక్షేమ మరియు సమస్యల గురించి తెలియజేసి పరిష్కరించమని కోరినట్లు ఆయన తెలియజేశారు. మంత్రులు సంఘ కార్యకలాపాలను అభినందిస్తూ ఉద్యోగుల సంక్షేమానికి తమ పూర్తి సహకారం ఉంటుందని తెలియజేశారని రాజ్ కుమార్ యాదవ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో కోశాధికారి ఏ. కామరాజు, ఉపాధ్యక్షుడు ఈ. వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## శాఖాధిపతులతో కౌన్సిల్ ఎజెండా పై నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి సమీక్ష సమావేశం



**విజయవాడ పశ్చిమ ఫిబ్రవరి 19 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఫిబ్రవరి 21, 2026 న (అనగా రేపు) జరిగే కౌన్సిల్ ఎజెండా పై నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి విజయవాడ నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో గల తమ చాంబర్లో గురువారం ఉదయం శాఖాధిపతులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కౌన్సిల్ ఎజెండా, అడిషనల్ ఎజెండా ఉన్న ప్రతిపాదనలను శాఖధిపతులతో చర్చించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ నగరాభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం సభ్యులు ఇచ్చిన ప్రతిపాదనలను అధికారులు అందరూ సహకరించాలని, ప్రజల కోసం విజయవాడ నగరపాలక సంస్థ ఎల్లప్పుడూ తోడుగా ఉండాలని అన్నారు.ఈ సమావేశంలో అడిషనల్ కమిషనర్ (జనరల్) ఎ. రవీంద్రరావు, సెక్రటరీ ఇంచార్జి కె. ప్రభుదాస్, చీఫ్ సిటీ ప్లానర్ సంజయ్ రత్నకుమార్, చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కె. అర్జునరావు, చీఫ్ ఇంజనీర్ ఐ/సీ పి. సత్యకుమారి, డిప్యూటీ కమిషనర్ (రెవెన్యూ) జి సృజన, ఎస్టేట్ ఆఫీసర్ ఎ. శ్రీధర్, సూపరింటెంటింగ్ ఇంజనీర్ వి. చంద్రశేఖర్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు జి. శ్రీనివాస్, సామ్రాజ్యం, ప్రభాకర్, సురేఖ, ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ చక్రవర్తి, అకౌంట్స్ ఆఫీసర్ బి. సత్యనారాయణమూర్తి, అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్లు డాక్టర్ అన్నపూర్ణ, గోపాల నాయక్, బయాలజిస్ట్ కామేశ్వరరావు , వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ బి సోమశేఖర్ రెడ్డి, డిప్యూటీ డైరెక్టర్ హార్టికల్చర్ చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## 24 గంటల్లో అనంతబాబును ఎమ్మెల్సీ నుంచి తప్పించండి!

**వైఎస్ జగన్ కు సోషల్ వెల్ఫేర్ బోర్డు చైర్మన్ పోతుల బాలకోటయ్య అల్టిమేటం**



**విజయవాడ పశ్చిమ ఫిబ్రవరి 19 :(వార్తా ప్రభ ప్రతినిధి)**డ్రైవర్ సుబ్రహ్మణ్యంను కిరాతకంగా హత్య చేసి, శవాన్ని డోర్ డెలివరీ చేసిన కేసులో సిట్ దర్యాప్తు సంస్థ అనంతబాబు భార్య లక్ష్మీ దుర్గ ను ఎ2 నిందితురాలిగా చేర్చి అనుబంధ అభియోగ పత్రం ఇచ్చినందున 24 గంటల్లో అనంతబాబును ఎమ్మెల్సీ పదవి నుంచి తప్పించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సోషల్ వెల్ఫేర్ బోర్డు చైర్మన్ పోతుల బాలకోటయ్య వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డికి అల్టిమేటం జారీ చేశారు.గురువారం ఆయన గురునానక్ కాలనీలోని ఎంపీ కేశినేని శివనాథ్ కార్యాలయంలో పాత్రికేయులతో మాట్లాడారు. గత ఐదేళ్ళ వైకాపా పాలనలో కనీవినీ ఎరుగని రీతిలో దళితులపై జరిగిన దాడులు, దౌర్జన్యాలు, హత్యలు, అత్యాచారాలు జరిగాయని, తెలుగు గడ్డపై దళిత యువకుడి డోర్ డెలివరీతో నూరు పాపాలు పూర్తయ్యాయని చెప్పారు. ఎందుకు ఓడారో ఇప్పటికీ అర్థం కాని వైకాపా నాయకులు డోర్ డెలివరీ సంఘటనను మరిచిపోయి మాట్లాడుతున్నారని, ప్రజల్ని మభ్య పెట్టేందుకు ఈవిఎంల మోసం కథలను బంత్రోతులతో బుర్ర కథలుగా ప్రచారం చేస్తున్నారన్నారు. డోర్ డెలివరీ కి ప్రజా కోర్టులో శిక్ష కారణంగానే వైకాపాకు 11 సీట్లు వచ్చాయని తెలిపారు. గత ప్రభుత్వం ఎమ్మెల్సీ అనంత బాబును కాపాడేందుకు దర్యాప్తును తప్పు దోవ పట్టించిందని, ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలతో సిట్ అధికారులు కేసు లోతుగా దర్యాప్తు చేస్తున్నారన్నారు. ఇప్పటికీ నిందితులు న్యాయ స్థానాలను అడ్డు పెట్టుకొని ముందస్తు బెయిల్ పొందే ప్రయత్నాలు చేస్తున్నాట్లు ఆరోపించారు. జగన్ మీడియాలో ఏ పేజీ వెతికినా డ్రైవర్ సుబ్రహ్మణ్యం పేరు కానీ, డాక్టర్ సుధాకర్ పేరు కానీ కనిపించిందని, జగన్ తన నాలుగు గదుల ప్రెస్ మీట్ లలో కూడా పేర్లు ప్రస్థావించరని ధ్వజమెత్తారు. దళితుల మేనమామను నేనే అని చెప్పుకునే జగన్ ను రాష్ట్రంలోని దళితులంతా కంసమామగా గుర్తించారని విమర్శించారు. బూతులు మాట్లాడిన మాజీ మంత్రి అంబటి రాంబాబు కాపు టైగర్ అయితే, దళితుడిని డోర్ డెలివరీ చేసిన అనంతబాబు మాన్ ఈటర్ కాదా? అని ప్రశ్నించారు. అనంతబాబుపై పార్టీ పరమైన చర్యలు తీసుకొని దళితుల పట్ల చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని బాలకోటయ్య అభిప్రాయపడ్డారు. విలేకరుల సమావేశంలో అమరావతి బహుజన జెఏసి నాయకులు మామిడి సత్యం, దళిత నాయకులు పేరం భుజంగరావు తదితరులు పాల్గొన్నారు.

## కాచవరం పాఠశాలలో ఘనంగా ఉర్దూ భాషోత్సవం



**ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 19 (వార్తా ప్రభ ప్రతినిధి):** కాచవరం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల లో ఉర్దూ భాషా దినోత్సవం ఘనంగా నిర్వహిoచారు.ఇంచార్జ్ ఉర్దూ ఉపాధ్యాయులు మహమ్మద్ ఇర్ఫాన్ పాషా ఈ సందర్భంగా మహమ్మద్ ఇర్ఫాన్ పాషా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడుతూ ఉర్దూ భాష యొక్క వైభవాన్ని విశదీకరించారు. మన సంస్కృతి, సాహిత్య సంపదకు ప్రతీక అని పేర్కొన్నారు.విద్యార్థుల్లో ప్రేరణ కలిగించేందుకు వివిధ రంగాల్లో రాణించిన మహనీయులను ఉదాహరణగా ప్రస్తావించారు. భారతదేశపు కీర్తి ప్రతిష్టలు ప్రపంచ నలుమూలల వ్యాపించాలంటే విద్యార్థులు భాషా ప్రావీణ్యంతో పాటు దేశభక్తిని అలవరచుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో విద్యార్థులు ఉర్దూ గజల్స్, కథలతో అందరినీ ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో కేతనకొండ ముస్లిం మత గురువు జనాబ్ రహమతుల్లా, పెద్దలు హసీన్ జాన్, సయ్యద్ కరిముల్లా బేగ్, సాదిక్ శాలువాలతో సన్మానించారు.

# రాష్ట్ర బడ్జెట్ పై సర్వత్రా హర్షం

**దీర్ఘకాలిక ప్రయోజనాలు దృష్టిలో పెట్టుకుని బడ్జెట్ రూపకల్పన**

**బలహీన వర్గాల ఆకాంక్షాలకు అనుగుణంగా బడ్జెట్ లో కేటాయింపులు.**




**మచిలీపట్నం ఫిబ్రవరి 19 :(వార్తా ప్రభ ప్రతినిధి)**రాష్ట్ర ప్రజల ఆకాంక్షలను ప్రతిబింబించేలా, భవిష్యత్ కు భరోసా ఇచ్చేలా బడ్జెట్ ఉందని కృష్ణా జిల్లా తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు ,ఆంధ్రప్రదేశ్ గౌడ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి వెంకట గురుమూర్తి అన్నారు. 2026-2027 సంవత్సరానికి ప్రవేశపెట్టిన బడ్జెట్ పై మీడియా సమావేశంలో గురుమూర్తి మాట్లాడారు. స్వర్ణాంధ్ర -2047 లక్ష్యాన్ని సాకారం చేసే దిశగా వేసిన బలమైన అడుగు ఈ బడ్జెట్ అన్నారు. బడుగు బలహీన వర్గాల అభివృద్ధి లక్ష్యంగా వ్యవసాయం, పారిశ్రామిక రంగం, సాగునీరు, విద్య, వైద్యం, టూరిజం, పంచాయతీరాజ్, మహిళా సంక్షేమ రంగాలను బలోపేతం చేసే విధంగా నిధులు కేటాయించారని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు ప్రత్యేక ప్రాధాన్యం ఇచ్చిన బడ్జెట్ ఇది అని అన్నారు. అదేవిదంగా రూ.3,32,205 కోట్లతో బడ్జెట్ ప్రవేశపెట్టిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ కి, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ కి, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కి అభినందనలు తెలిపారు. రాష్ట్ర అభివృద్ధికి కీలకమైన మూలధన వ్యయానికి రూ.53,915 కోట్లు కేటాయించడం అభినందనీయమన్నారు. వ్యవసాయ అనుబంధ రంగాలకు రూ.13,598 కోట్లు, సాగునీటి ప్రాజెక్టులకు రూ.18,224 కోట్లు కేటాయించడం రైతుల పట్ల ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి గోపు సత్యనారాయణ మాట్లాడుతూ పేదల సొంతింటి కలను నెరవేర్చే లక్ష్యంతో గృహనిర్మాణానికి రూ.6,357 కోట్లు కేటాయించారని తెలిపారు. సంక్షేమానికి మొత్తం రూ.91,527 కోట్లు కేటాయించగా, బీసీల అభివృద్ధికి రూ.51,021 కోట్లు, ఎస్టీలకు రూ.9,190 కోట్లు, మైనార్టీలకు రూ.6,090 కోట్లు, మహిళా--శిశు--వికలాంగుల సంక్షేమానికి రూ.4,582 కోట్లు కేటాయించారని వివరించారు. విద్యా రంగానికి భారీ ప్రాధాన్యం ఇస్తూ పాఠశాల విద్య, ఉన్నత విద్య, నైపుణ్యాభివృద్ధికి గణనీయ నిధులు కేటాయించారని తెలిపారు. ఈ బడ్జెట్ రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపే ప్రగతి సాధక ప్రజా బడ్జెట్ అని వీరంకి వెంకట గురుమూర్తి గారు అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు మోటమర్రి బాబా ప్రసాద్, జిల్లా కార్యాలయ కార్యదర్శి బత్తిన దాస్,అధికార ప్రతినిధి కోస్తా మురళి,కార్యానివాహక కార్యదర్శి వసంత కుమారి,చిల్లిముంత ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు

## మహిళలు ఆశయ సాధన వైపు సాగాలి

**- ఔత్సాహిక మహిళలకు కారు డ్రైవింగ్ శిక్షణ**
**- ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**



**ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 19(వార్తా ప్రభ ప్రతినిధి):** ఆర్థిక సాధికారతను సొంతం చేసుకుంటూ మహిళలు తమ కుటుంబాలను ఉన్నతంగా తీర్చిదిద్దుకునేందుకు రైజ్ ఆసరాతో ముందుకెళ్లాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు.గురువారం ఇబ్రహీంపట్నం మండలం, గుంటుపల్లిలోని రూరల్ ఇంక్యుబేషన్ స్కిల్లింగ్ అండ్ ఆంత్రప్రెన్యూర్‌షిప్ సెంటర్ (రైజ్) ఆధ్వర్యంలో రవాణా శాఖ సహకారంతో ఔత్సాహిక మహిళలకు కారు డ్రైవింగ్ శిక్షణ కార్యక్రమాన్ని కలెక్టర్ లక్ష్మీశ ప్రారంభించారు. ఇప్పటికే రవాణా శాఖ నుంచి లెర్నింగ్ లైసెన్సు పొందిన మహిళలకు భవిష్యత్తులో సుస్థిర జీవనోపాధికి వీలుగా ఈ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ మహిళలకు పూర్తిస్థాయిలో డ్రైవింగ్ శిక్షణ ఇవ్వడం జరుగుతుందని.. లైసెన్సు పొందిన అనంతరం ప్రభుత్వ పథకాలను అనుసంధానం చేస్తూ వాహనాలు సమకూర్చుకునేందుకు చేయూతనివ్వనున్నట్లు తెలిపారు. రైజ్ కేంద్రం ద్వారా నిరంతరం శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తూ గ్రామీణ మహిళల ఆర్థిక సాధికారతకు మార్గదర్శిగా నిలుస్తోందన్నారు. స్వయం ఉపాధి దిశగా ముందడుగు వేయాలనుకునే మహిళలకు సరైన మార్గనిర్దేశంతో పాటు శిక్షణ, మార్కెటింగ్ సహకారం అందిస్తూ వారి ఆలోచనలను విజయవంతమైన వ్యాపారాలుగా మార్చేందుకు రైజ్ కేంద్రం కీలకపాత్ర పోషిస్తోందని కలెక్టర్ లక్ష్మీశ వివరించారు.ఈ కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ ఏ.ఎన్.వి. నాంచారరావు, ఆర్‌టీవో ప్రవీణ్, బ్లాక్ కోఆర్డినేటర్ శ్రీనివాసరావు, మేనేజర్ తేజస్విని తదితరులు పాల్గొన్నారు.

## ఉమ్రా యాత్రను జెండా ఊపి ప్రారంభించిన హజ్ కమిటీ చైర్మన్ షేక్ హసన్ భాషా



**ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 19(వార్తా ప్రభ ప్రతినిధి):** ఉమ్రా కోసం మక్కా యాత్ర కు 45 మంది తో బృందం బయలుదేరింది. ఈ యాత్రకు వెళ్తున్న బస్సును జండా ఊపి లాంఛనంగా ప్రారంభించారు రాష్ట్ర హజ్ కమిటీ చైర్మన్ షేక్ హసన్ భాషా.కాషా నయే రహమత్ హజ్ ఉమ్రా బొక్కాద్ టూర్స్ అండ్ ట్రావెల్స్ వారి ఆధ్వర్యంలో ఈ యాత్ర ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసం లో మక్కా యాత్ర వెళ్లడం ఎంతో గొప్ప విషయమని ప్రతి ముస్లిం మక్కా కు మదీనాకు వెళ్లడం అదృష్టంగా భావిస్తారని ఆయన అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం హజ్ యాత్రకు లక్ష రూపాయలు సబ్సిడీ కూడా ఇస్తుందని, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముస్లిం సంక్షేమానికి ఎన్నో కార్యక్రమాలు చేస్తున్నారని, రాష్ట్రంలో ప్రతి ముస్లిం కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమం లో సూఫీ సేవా సదన్ ట్రస్ట్ చైర్మన్ ఎస్ఎం పైజాన్ , షేక్ మొహమ్మద్ సల్మాన్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఎస్ ఫిరోజ్,మాజీ కార్పొరేటర్లు అబ్దుల్ ఖాదర్, హబీబుల్లా, ఎండి ఖలీల్ కార్పొరేటర్ ఇర్ఫాన్, పలువురు ముస్లిం పెద్దలు పాల్గొని యాత్రకు వెళుతున్న వారికి శుభాకాంక్షలు తెలిపారు.

## జెడ్పీ నిధులు రూ.3లక్షలతో మైక్రో వాటర్ ఫిల్టర్ల నిర్మాణ పనులు...,



**గుడ్లవల్లేరు:ఫిబ్రవరి 19 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మండలంలోని శేరీ దగ్గుమిల్లి గ్రామ పంచాయితీ శివారు తాడిచర్ల గ్రామంలోని మంచినీటి పథకం వద్ద జిల్లా పరిషత్ నిధులు రూ.3లక్షలతో మైక్రో వాటర్ ఫిల్టర్ల పనులను నిర్వహిస్తున్నారు. గురువారం ఆ గ్రామ సర్పంచ్ జన్ను లక్ష్మీరాణి ఈ నిర్మాణ పనులను పరిశీలించారు.

## రోడ్డు ప్రమాద నివారణకు ప్రత్యేక చర్యలు

**● ఎక్కడికక్కడ హెచ్చరిక బోర్డులు ● అవగాహన కార్యక్రమాలు ● ట్రాఫిక్ డిసిపి షేక్ షరీన్ బేగం**



**ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 19(వార్తా ప్రభ ప్రతినిధి):**రోడ్డు ప్రమాదాల నివారణ పై ప్రత్యేక దృష్టికి కేటాయించినట్లు అందులో భాగంగా, ఎక్కడికెక్కడ అవగాహన బోర్డులు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు విజయవాడ ట్రాఫిక్ డీసీపీ షారీన్ బేగం. గురువారం నాడు ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో పర్యటించి ప్రమాదాల కారణాలను సమీక్షించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు అవసరమైన చర్యలు చేపట్టాలని సంబంధిత ఎన్‌హెచ్ఏఐ అధికారులను ఆదేశించారు. అందులో భాగంగా జాతీయ రహదారి పై కొనసాగుతున్న సెంట్రల్ లైటింగ్,వేగ నియంత్రణ చర్యలు, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. రోడ్డు భద్రతా పనులను ఆమె స్వయంగా పరిశీలించారు. ప్రమాదాలు అధికంగా జరుగుతున్న ప్రాంతాల్లో పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలను రోడ్డు ప్రమాదాల నుండి రక్షించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని గ్రామాల్లో రోడ్డు భద్రతపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. హెల్మెట్ వినియోగం, సీట్‌బెల్ట్ ధరించడం, మితి వేగం పాటించడం, మొబైల్ ఫోన్ ఉపయోగిస్తూ వాహనాలు నడపకూడదని, మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని ప్రజలకు అవగాహన కల్పించారు.

ప్రజల సహకారం ఉంటేనే రోడ్డు ప్రమాదాలను గణనీయంగా తగ్గించగలమని, ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించి తమ ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలను కూడా కాపాడాలని ట్రాఫిక్ డీసీపీ విజ్ఞప్తి చేశారు.కార్యక్రమంలో ట్రాఫిక్ ఆర్ఐ కృష్ణ ట్రాఫిక్ ఆర్ ఎస్ఐ బి లక్ష్మణరావు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## లేగ దూడలు ప్రదర్శన



**ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 19(వార్తా ప్రభ ప్రతినిధి):**ఆంధ్రప్రదేశ్ పశు సంవర్ధక శాఖ మరియు పశు గణభి వృద్ధి సంస్థ ఆధ్వర్యంలో లేగ దూడల ప్రదర్శన కార్యక్రమం ఏర్పాటు చేశారు. మండల పరిధిలోని మూలపాడు గ్రామ పశువైద్యశాల లో నిర్వహించిన కార్యక్రమంలో వివిధ జాతులకు చెందిన లేగ దూడలను ప్రదర్శించారు. మూలపాడు , త్రిలోచనపురం గ్రామం నుండి రైతులు ఉత్సాహంగా తమ దూడలను ప్రదర్శించారు.ఈ కార్యక్రమంలో మొత్తం 35 మంది రైతులు పాల్గొనగా, 45 లేగ దూడలు ప్రదర్శనలో పాల్గొన్నాయి. రైతులు తమ దూడలను ప్రదర్శనకు తీసుకువచ్చి వాటి పెంపకం, పోషణ విధానాలను వివరించారు. దూడల ఆరోగ్యం, విషయాలు తెలుసుకున్నారు శరీర నిర్మాణం, పెంపక విధానాల ఆధారంగా పరిశీలన నిర్వహించబడింది.రైతులందరికీ ప్రోత్సాహక బహుమతులు మరియు మందులు అందజేశారు.ఈ కార్యక్రమం గన్నవరం పశు గణాభివృద్ధి సంస్థ కార్యనిర్వాహణ అధికారి, నందిగామ ఉప సంచాలకులు మోసెస్ వెస్లీ, సహాయ సంచాలకులు కృష్ణమూర్తి, ఇబ్రహీంపట్నం ప్రాంతీయ పశువైద్య సహాయ సంచాలకులు శ్రీనివాస్ రావు, అల్లూరు పశువైద్యులు మోహన్ కిషోర్, మూలపాడు పశు వైద్యురాలు శైలు మాధురి పాల్గొన్నారు.

## జిప్షి ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే గాంధీ



**కూకట్ పల్లి, ఫిబ్రవరి 19(వార్తా ప్రభ):**శేర్లింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ తో కలిసి రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి పురేందర్ రెడ్డి గిఫ్ట్ షాపు ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు.గురువారం అడ్డగుట్ట మెయిన్ రోడ్ లో అన్సరాజ్ గిఫ్ట్ షాపు ప్రారం యజమానులు రామకృష్ణ యూత్ కార్యదర్శి కిషోర్ మరియు అన్స రాజ్, ఎమ్మెల్యే గాంధీ షాపును ప్రారంభోత్సవం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కిషోర్ కు దినదిన వ్యాపార అభివృద్ధి చెందాలని ఎమ్మెల్యే కిషోర్ కుటుంబ సభ్యులను అభినందించారు ఈ కార్యక్రమంలో అధ్యక్షులు పురేందర్ రెడ్డి అమర్చంద్ సంజీవరెడ్డి శ్రీనివాస్ యాదవ్, ఎండి ఇబ్రహీం కమిటీ సభ్యులు జి ప్రసాద్ శ్రీధర్ రావు, సూర్యనారాయణ, లక్ష్మీనారాయణ, సి కె రెడ్డి మూర్తి, జి.రవికుమార్ సునీల్ పటేల్, నర్సింగరావు, తదితరులు పాల్గొన్నారు.

## బి.ఎన్.రెడ్డి నగర్‌లో శివాజీ జయంతి మహా పాదయాత్ర.

**పాల్గొన్న మాజీ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి**

**ఎల్బీనగర్/వార్తప్రభ(ఫిబ్రవరి 19):**బి.ఎన్.రెడ్డి నగర్ డివిజన్ పరిధిలో చత్రపతి శివాజీ మహారాజ్ 396వ జయంతి సందర్భంగా మాజీ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి ఆధ్వర్యంలో ఎస్‌కేడీ నగర్ చౌరస్తా నుంచి శ్రీపురం కాలనీ శివాజీ విగ్రహం వరకు మహా పాదయాత్ర నిర్వహించారు. కార్యక్రమానికి విశ్వహిందూ పరిషత్ జాతీయ అధికార ప్రతినిధి రావినూతల శశిధర్, రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షులు వనపల్లి శ్రీనివాస్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ కొప్పుల నరసింహారెడ్డి తదితరులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ... శివాజీ మహారాజ్ జీవితం యువతకు స్ఫూర్తిదాయకమని, దేశం--ధర్మం కోసం ఆయన చేసిన త్యాగాలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. అనంతరం శ్రీపురం కాలనీలోని శివాజీ విగ్రహం వద్ద అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, హిందూ బంధువులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు



## చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహానికి ఘన నివాళులర్పించిన మాజీ కార్పొరేటర్ నవజీవన్ రెడ్డి.



**ఎల్బీనగర్/వార్తప్రభ (ఫిబ్రవరి 19):** హయత్‌నగర్ డివిజన్‌కు చెందిన మాజీ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి ,బి.ఎన్.రెడ్డి నగర్‌లో ఏర్పాటు చేసిన చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ..శివాజీ మహారాజ్ స్వాభిమానం, ధైర్యం, దేశభక్తికి ప్రతీక అని కొనియాడారు. యువత ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకుని సమాజంలో న్యాయం, సేవాభావంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.ప్రజాసేవే తన ధ్యేయమని, శివాజీ మహారాజ్ చూపిన మార్గంలోనే సమాజ అభివృద్ధికి కట్టుబడి ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు బిజెపి నేతలు ,కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## విజయపురి కాలనీలో వరద సమస్యకు కల్వర్టే శాశ్వత పరిష్కారం.



**ఎల్బీనగర్/వార్తప్రభ(ఫిబ్రవరి 19)** :శ్రీరామకృష్ణాపురం పరిధిలోని విజయపురి కాలనీ రోడ్డు నం.2లో జరుగుతున్న వరద నీటి పైపులైన్ పనులను డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు పున్న గణేష్ నేత జీహెచ్ఎంసీ, జలమండలి అధికారులతో కలిసి పరిశీలించారు. కాలనీలోని 1, 2, 3 వీధుల్లో నెలకొన్న డ్రైనేజీ సమస్యపై అధికారులతో చర్చించి, పైపులైన్ పనులతో పాటు డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచాలని కోరారు.ఎస్ఎల్ఆర్ కాలనీ మధ్య కొత్త కల్వర్టు నిర్మాణంతోనే వరద నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని ఇంజనీరింగ్ అధికారులకు వివరించారు. కమిషనర్‌తో చర్చించి త్వరలోనే కల్వర్టు నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని అధికారులు హామీ ఇచ్చారు.పనులు సమన్వయంతో వేగంగా పూర్తి చేయాలని నాయకులు సూచించారు.

## మేడారం వలీ ఘటన బాధాకరం : మంత్రి కొల్లు రవీంద్ర



**మచిలీపట్నం ఫిబ్రవరి 19 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మేడారం జాతరలో కోవా బన్ అమ్ముతున్న వలీ విషయంలో చోటుచేసుకున్న ఘటనలు అత్యంత బాధాకరమని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. మూడు తరాలుగా ఇదే వ్యాపారంపై ఆధారపడి జీవనం సాగిస్తున్న సామాన్య కుటుంబంపై సోషల్ మీడియా ద్వారా అమానవీయంగా వ్యవహరించడం తీవ్రంగా కలచివేసిందని అన్నారు. వలీ కుటుంబాన్ని పరామర్శించిన ఉర్దూ అకాడమీ చైర్మన్ షబ్లీ , మంత్రి ని విజయవాడ క్యాంపు కార్యాలయంలో కలిశారు. ఈ సందర్భంగా మంత్రి వారు తయారు చేసిన కోవా బన్‌ను తిని, కుటుంబానికి ఆర్థిక సహాయం అందించి మద్దతు తెలిపారు. ఇలాంటి సంఘటనలు మరలా ఎప్పటికీ పునరావృతం కాకూడదని, సమాజంలో పరస్పర గౌరవం, మానవత్వం నిలిచేలా అందరూ వ్యవహరించాలని మంత్రి పిలుపునిచ్చారు.

## అగ్ని ప్రమాద బాధిత కుటుంబానికి మైత్రి ఫౌండేషన్ చేయూత



**మచిలీపట్నం ఫిబ్రవరి 19 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మచిలీపట్నం నియోజకవర్గం పరిధిలోని పోతేపల్లి గ్రామంలో నివాసం ఉంటున్న కటికల సుబ్బారావు , అర్జా లక్ష్మీ (జిల్లా కోర్టు ఉద్యోగి) కుటుంబం ఇటీవల జరిగిన అగ్ని ప్రమాదంలో తీవ్రంగా నష్టపోయిన నేపథ్యంలో, మైత్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో సహాయ కార్యక్రమం చేపట్టి చేయూతనిచ్చారు. గ్యాస్ లీకేజ్ కారణంగా గృహం పూర్తిగా అగ్నికి ఆహుతై తీవ్ర ఆస్తి నష్టం వాటిల్లింది అని ఈ పరిస్థితిలో బాధిత కుటుంబానికి మైత్రి ఫౌండేషన్ సభ్యులు గ్యాస్ స్టవ్, మిక్సీతో పాటు ఒక నెలకు సరిపడా నిత్యావసర సరుకులను అందించారు. ఈ కార్యక్రమం ద్వారా బాధిత కుటుంబానికి అవసరమైన సహాయం తో పాటు మానసిక ధైర్యం కల్పించారు. ఈ సందర్భంగా టిడిపి ఇంచార్జ్ కమ్మిలి మధు మాట్లాడుతూ, గత మూడు సంవత్సరాలుగా మైత్రి ఫౌండేషన్ నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలను సామాజిక మాధ్యమాల ద్వారా పరిశీలిస్తున్నానని అన్నారు. ముఖ్యంగా పేద విద్యార్థులను దృష్టిలో పెట్టుకొని ఆర్థికంగా తోడ్పాటు అందిస్తూ సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నారని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో మైత్రి ఫౌండేషన్ అధ్యక్షులు కేసాని వేణు కుమార్ , ఉపాధ్యక్షులు రిలాక్స్ ప్రసాద్ , గౌరవ అధ్యక్షులు వరప్రసాద్ , సభ్యులు అనిల్ , లక్ష్మణరావు , మాణిక్యాలరావు,పోతేపల్లి గ్రామ పెద్ద కమ్మిలి మధు , తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్, జనసేన ఇంచార్జ్ తోట రాజశేఖర్ పాల్గొన్నారు.. తదితరులు పాల్గొన్నారు. మైత్రి ఫౌండేషన్ భవిష్యత్తులో కూడా సమాజానికి ఉపయోగపడే సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామని నిర్వాహకులు తెలిపారు.

## ఇంటింటికీ చెత్త సేకరణ....



**గుడ్లవల్లేరు:ఫిబ్రవరి 19 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మండల కేంద్రంలోని గ్రామ పంచాయితి పరిధిలోని ఇంటింటికీ చెత్త నిర్వహణా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు గ్రామ కార్యదర్శి ఏజేఎల్ నరసింహారావు, శానిటరీ ఇన్స్పెక్టర్ పవన్‌కుమార్ తెలిపారు. నిత్య కార్యక్రమంలో భాగంగా గురువారం కూడా ఇంటింటికీ చెత్త సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. విధిగా ఈ చెత్త సేకరణతో ప్రజలు ఆరోగ్యంతో ఉంటారని చెప్పారు.

## ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు



**ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 19(వార్తా ప్రభ ప్రతినిధి):** హిందూ సామ్రాట్ ఛత్రపతి శివాజీ మహారాజ్ 396 వ జయంతి ను ఇబ్రహీంపట్నం ఘనంగా నిర్వహించారు. శివాజీ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.హిందు ధర్మం కోసం ఆయన ఎంతో కృషి చేశారని,గోవధ నిషేధం విధించిన యోధుడు,గెరిల్లా యుద్ధ వీరుడు,మూడు సముద్రాల మధ్య ఉన్న భూభాగాన్ని పరిపాలించిన హిందూ సామ్రాట్ అని పరిపాలనను కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పార్టీ జిల్లా సెక్రటరీ మారాసు కృష్ణమోహన్, జనసేన పట్టణ అధ్యక్షులు చెరుకుమల్లి సురేష్,కో- ఆప్షన్ మెంబర్ యర్రంశెట్టి నాని, చింతల లక్ష్మి , కృష్ణకుమారి,మున్సిపాలిటీ ప్రధానకార్యదర్శి సేనాపతి నాగమణి,కరుకుమల్లి సత్యవతి, నక్కా రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# చత్రపతి శివాజీకి ఘన నివాళులు





మల్కాజిగిరి :ఫిబ్రవరి 19 :(వార్తా ప్రభ ప్రతినిధి) చత్రపతి శివాజీ సేవలు చిరస్మరణీయమని బీజేవైఎం రాష్ట్ర మాజీ అధ్యక్షులు భాను ప్రకాష్, మల్కాజ్గిరి పార్లమెంట్ కన్వీనర్ ఆర్ కే శ్రీనివాస్ పేర్కొన్నారు. చత్రపతి శివాజీ జయంతి వేడుకలు గురువారం మిర్జాల్‌గూడ గూడ, సాయి నగర్ చౌరస్తాలో మేడ్చల్ జిల్లా బిజెపి అధికార ప్రతినిధి ధనరాజ్ రాందాస్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి ఈ కార్యక్రమానికి వారు ముఖ్య అతిథులుగా హాజరై చత్రపతి సేవలను కొనియాడారు అనంతరం భారీగా అన్నదాన కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమంలో బిజెపి శ్రేణులు శ్రీనివాస్ ముదిరాజ్, గణ, మా శెట్టి అనిల్, ఈసం రాకేష్ సత్య ప్రకాష్ తో పాటు పార్టీ శ్రేణులు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## శ్రీరామ్ నగర్, మహాదేవపురంలో ఘనంగా శివాజీ జయంతి: నివాళులర్పించిన కూన శ్రీశైలం గౌడ్

- శివాజీ ధైర్యసాహసాలు నేటి యువతకు స్ఫూర్తిదాయకం.
- ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్.
- నియోజకవర్గవ్యాప్తంగా మిన్నంటిన ఉత్సవాలు.



కుత్బుల్లాపూర్/గాజులరామారం, ఫిబ్రవరి, 19 (వార్తాప్రభ) :హిందూ ధర్మ పరిరక్షకుడు, స్వరాజ్య స్థాపకుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు కుత్బుల్లాపూర్ నియోజకవర్గవ్యాప్తంగా అత్యంత వైభవంగా జరిగాయి. నియోజకవర్గ పరిధిలోని శ్రీరామ్ నగర్ మరియు మహాదేవపురం ప్రాంతాలలో నిర్వహించిన ఈ ఉత్సవాలకు మాజీ శాసనసభ్యులు, కాంగ్రెస్ నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా శివాజీ మహారాజ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఆయన ఘనంగా నివాళులర్పించారు. అనంతరం శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ.. ఛత్రపతి శివాజీ మహారాజ్ చూపిన దేశభక్తి, ధైర్యసాహసాలు మరియు పరిపాలనా నైపుణ్యం నేటి యువతకు దిక్సూచి వంటివని కొనియాడారు. సమాజంలో న్యాయం, ధర్మం కోసం ఆయన చేసిన పోరాటాలు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని, ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ పాటించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక యువకులు ప్రసాద్, మధుసూదన్, రఘు, సురేందర్, దేవరాజు, గంగారం, ప్రవీణ్, దిలీప్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు బుచ్చిరెడ్డి, మోట శ్రీనివాస్, ప్రభాకర్ రెడ్డిలతో పాటు యువత, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో ఉచిత వైద్య శిబిరం: ప్రారంభించిన మాజీ కార్పొరేటర్ కొలుకుల జగన్

విద్యార్థులకు ఉచిత డెంటల్ పరీక్షలు నిర్వహించిన హరే కృష్ణ హాస్పిటల్.

వైద్యులను, పాఠశాల సిబ్బందిని అభినందించిన జగన్.





కుత్బుల్లాపూర్/జగద్గిరిగుట్ట, ఫిబ్రవరి 19, (వార్తాప్రభ) : జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని శ్రీనివాస్ నగర్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరం విజయవంతంగా ముగిసింది. హరే కృష్ణ హాస్పిటల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ శిబిరానికి మాజీ కార్పొరేటర్ కొలుకుల జగన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన జ్యోతి ప్రజ్వలన చేసి, విద్యార్థులకు నిర్వహించిన ఉచిత డెంటల్ (దంత) పరీక్షలను ప్రారంభించారు. అనంతరం కొలుకుల జగన్ మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల ఆరోగ్యంపై దృష్టి సారించి, వారికి ఉచితంగా దంత చికిత్స అందించడం అభినందనీయమన్నారు. ముఖ్యంగా చిన్న వయస్సు నుండే పంటి రక్షణపై విద్యార్థులకు అవగాహన కల్పించిన డాక్టర్ హరి మరియు వారి బృందాన్ని ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు భవిష్యత్తులో మరిన్ని నిర్వహించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్.ఎం. కిషన్ నాయక్, హరే కృష్ణ హాస్పిటల్ వైద్యులు హరి, గణేష్, అనూష, మౌనిక, పూజిత, మనోజ్, రాహుల్ మరియు స్థానిక నాయకులు భాను ప్రకాష్, సంతోష్, ప్రవీణ్, ఖయ్యూం, సంపత్ రెడ్డి, సునీల్ రెడ్డి, చంద్రకళ, శైలజ తదితరులు పాల్గొన్నారు.

# బహుజన చక్రవర్తి శివాజీ చరిత్రను వక్రీకరించడం తగదు : సిపిఐ ఉమామహేష్

- జగద్గిరిగుట్ట సిపిఐ కార్యాలయంలో ఘనంగా చత్రపతి శివాజీ 396వ జయంతి.
- శివాజీ వారసులమని చెప్పుకుంటున్న బిజెపి.. రైతు వ్యతిరేక విధానాలను అవలంబిస్తోంది.
- సైన్యంలో 30 శాతం ఏ ముస్లింలకు చోటిచ్చిన మతసామరస్య వాది శివాజీ.



కుత్బుల్లాపూర్/జగద్గిరిగుట్ట, ఫిబ్రవరి 19, (వార్తాప్రభ) :బహుజన చక్రవర్తి చత్రపతి శివాజీ మహారాజ్ చరిత్రను నేటి పాలకులు తమ రాజకీయ ప్రయోజనాల కోసం వక్రీకరించడం సరైనది కాదని సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమామహేష్ పేర్కొన్నారు. శివాజీ 396వ జయంతిని పురస్కరించుకొని జగద్గిరిగుట్ట సిపిఐ కార్యాలయం వద్ద ఆయన భారీ చిత్రపటానికి పూలమాలలు వేసి నాయకులు ఘనంగా నివాళులర్పించారు.

**మతాతీత మనీషి శివాజీ** ఈ సందర్భంగా ఉమామహేష్ మాట్లాడుతూ.. శివాజీని కేవలం ఒక మత ప్రతినిధిగా చూపడం వల్ల ఆయన అసలు సంక్షేమ పాలన మరుగున పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. శివాజీ తన సైన్యంలో 30 శాతం ముస్లింలను నియమించుకున్నారని, తన అంగరక్షకులుగా కూడా వారినే ఉంచుకున్నారని గుర్తు చేశారు. శివాజీని నాటి బ్రాహ్మణ వర్గం శూద్రుడిగా చూసి పట్టాభిషేకాన్ని అడ్డుకుంటే, కోల్‌కతా నుండి వచ్చిన బ్రాహ్మణుడు తన కాలి బొటనవేలితో తిలకం దిద్ది పట్టాభిషేకం చేసిన చరిత్రను యువత తెలుసుకోవాలని కోరారు.

**రైతు రాజ్యమే శివాజీ లక్ష్యం** భూమి లేని రైతులకు భూమి పంచి, ఆరు ఏళ్ల పాటు పన్నులు లేకుండా రుణాలిచ్చిన గొప్ప రైతు పక్షపాతి శివాజీ అని కొనియాడారు. కానీ నేడు శివాజీ వారసులమని చెప్పుకునే బిజెపి ప్రభుత్వం రైతులపై పన్నుల భారం వేస్తూ, వారి వ్యతిరేక విధానాలను అవలంబిస్తోందని విమర్శించారు. ఆడవారిపై ఆకృత్యాలు చేస్తే శిరచ్ఛేదం చేసిన శివాజీ మార్గానికి భిన్నంగా, నేడు అత్యాచార నిందితులకు స్వాగతం పలుకుతున్న బిజెపి, ఆర్ఎస్ఎస్ నాయకులు శివాజీ వారసులు ఎలా అవుతారని ఆయన ప్రశ్నించారు. శివాజీని ఒక కులానికి, మతానికి పరిమితం చేయకుండా ఈ దేశంలోని బహుజన వర్గాల రాజుగా గుర్తించి, ఆయన ఆశయాల కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు ఏసురత్నం, బత్తుల సిద్దేశ్వర్, హరినాథ్ రావు, రాములు, ప్రవీణ్, బాబు, వెంకటేష్, నరహరి, రాహుల్, జర్నలిస్ట్ నాయకులు రామస్వామి, తొండ వెంకట్, శ్రీనివాస్, సహదేవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# యువత శివాజీ వంటి వీరుల... స్ఫూర్తితో ముందుకు సాగాలి.

- శివాజీ ధైర్య సాహసాలు... నేటి తరానికి ఆదర్శాలు.
- జవహర్ నగర్ అడ్మిన్ ఎస్ఐ రాము నాయక్.





జవహర్ నగర్, ఫిబ్రవరి 19: (వార్తా ప్రభ)యువత శివాజీ లాంటి వీరుల స్ఫూర్తితో ముందుకు సాగాలని, చత్రపతి శివాజీ ధైర్య సాహసాలు దేశభక్తి నేటి తరానికి ఆదర్శమని జవహర్ నగర్ అడ్మిన్ ఎస్సై రామనాయక్ తెలిపారు. చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలను పురస్కరించుకొని మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని జవహర్ నగర్ చంద్రపురి కాలనీ శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఫేస్ 1 వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ అడ్మిన్ ఎస్ఐ రాము నాయక్ హాజరై చత్రపతి శివాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి వందనం సమర్పించి అనంతరం మాట్లాడుతూ చత్రపతి శివాజీ ధైర్యసహసాలు దేశభక్తి నేటి యువతరానికి ఆదర్శమని హిందూ స్వరాజస్థాపన కోసం ఆయన చేసిన పోరాటం చిరస్మరణీయమని కొనియాడారు. యువత చెడు మార్గాల వైపు వెళ్లకుండా శివాజీ వంటి వీరుల స్ఫూర్తితో సమాజ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని సూచించారు. శివాజీ మహారాజ్ కేవలం ఒక రాజు మాత్రమే కాదని ధర్మాన్ని రక్షించిన గొప్ప వీరుడు అన్నారు. ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరు పునికి పుచ్చుకోవాలని తెలిపారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జవహర్ నగర్ మాజీ సర్పంచ్ కారంగుల శంకర్ గౌడ్, నాయకులు రంగుల హరి, బూడిద వెంకటేష్, బాచుపల్లి రమేష్ చారి, అంబాల విష్ణు, ఆర్పీ శ్రీకాంత్, కుమ్మరి కృష్ణ, కత్తెర్ల కిరణ్ యాదవ్, మూకర రవి, రంగుల హరికృష్ణ, ఎం లక్ష్మీనారాయణ, రంగుల శంకర్, కొండ్రతి నరేష్, కోట సంతోష్ కుమార్, రఘు, నగేష్, సుజాత, జ్యోతి, శ్రీకాంత్, చంద్రయ్య, సతీష్ యాదవ్, బసవరాజు, ఎర్ర వెంకటేష్, వంశీ, మహేందర్, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రోడ్డుపై అక్రమంగా మెట్లు నిర్మాణం

- రహదారిని ఆక్రమించడంతో ప్రజల రాకపోకలకు ఇబ్బందులు.
- జీహెచ్ఎంసీ టౌన్ ప్లానింగ్ అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసినా చర్యలు లేవని స్థానికుల ఆరోపణ.
- సర్కిల్ డిప్యూటీ కమిషనర్ వెంటనే జోక్యం చేసుకుని ఆక్రమణ తొలగించాలని డిమాండ్.



శేరిలింగంపల్లి,ఫిబ్రవరి 19 (వార్తాప్రభ):మియాపూర్ సర్కిల్--48 పరిధిలోని మియాపూర్ డివిజన్ ఆదిత్యనగర్‌లో,లక్కీ హోటల్ వెనుక భాగంలో రోడ్డును ఆక్రమించి అక్రమంగా మెట్లు నిర్మించిన ఘటనపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.జీహెచ్ఎంసీ టౌన్ ప్లానింగ్ అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోలేదని కాలనీ వాసులు ఆరోపిస్తున్నారు.రహదారిపై నిర్మించిన ఈ మెట్లు ప్రజల రాకపోకలకు ఇబ్బందిగా మారాయని తెలిపారు.సర్కిల్ డిప్యూటీ కమిషనర్ వెంటనే స్పందించి ఆక్రమణను తొలగించి రోడ్డును స్వేచ్ఛగా వినియోగించేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# ప్రబాకర్, చిట్టిబాబు, పద్మల ఆరోపణలు ఉనికిలో బాగమే

-పిఓడబ్ల్యూ(విముక్తి) రెండు తెలుగు రాష్ట్రాల కన్వీనర్.

- పార్టీ కేంద్ర కమిటీ కార్యదర్శి కామ్రేడ్ షేక్ షావలి వెనుక బలంగా నిలబడి తిప్పికొట్టాలని పిలుపు.



జవహర్ నగర్, ఫిబ్రవరి 19:(వార్తా ప్రభ)సిపిఐ(ఎం.ఎల్) క్రాంతి పార్టీకి చెందిన మల్లెపల్లి ప్రబాకర్, సంపంగి పద్మ, మరియు రాంచంద్రన్ పార్టీకి చెందిన చిట్టిబాబులు 2026, ఫిభ్రవరి-19, గురువారం రోజు, హైదరాబాద్ ఎన్.ఎస్.ఎస్.మీడియా సెంటర్ లో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో సిపిఐ(ఎం.ఎల్)చంద్రపుల్లారెడ్డి పార్టీ కేంద్ర కమిటీ కార్యదర్శి షేక్ షావలిపై చేసిన అన్నిరకాల అసత్య ఆరోపణలను పిఓడబ్ల్యూ(విముక్తి) రెండు తెలుగు రాష్ట్రాల కన్వీనర్ పెర్క సునీత తీవ్రంగా ఖండించారు. ఇవి తమ ఉనికిలో బాగంగా చేసిన ఆరోపణలు, దారితప్పిన వారి రాజకీయ ఆలోచనలకు పరాకాష్టకు నిదర్శనం అని ఎత్తిచూపారు. డిసెంబర్,2025 లో జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో మల్లెపల్లి గ్రామ సర్పంచిగా నిలబడిన ఒక ప్రవేట్ కాంట్రాక్టర్ కోసం ప్రబాకర్, పద్మలు తమ జాతీయ హోదాలను తాకట్టుపెట్టడాన్ని ఎత్తిచూపిన కేంద్ర కమిటీ కార్యదర్శిపై పని గట్టుకొని చేసిన, లేదా చేస్తున్న ప్రచారాలను, విప్లవ అభిమానులు, పార్టీ, ప్రజాసంఘాలకు చెందిన శ్రేణుల తీవ్రంగా ఖండించాలని గురువారం రోజు పంపిన ఒక పత్రిక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. రాజకీయ పార్టీ, నిర్మాణ వ్యతిరేక కార్యక్రమాల్లో పాల్గొన్న ప్రబాకర్, పద్మల ముఠా పనివిధానానికి చిట్టిబాబు మద్దతుగా నిలబడడం వలనే పార్టీ, ప్రజా సంఘాల నుండి వెలివేయబడ్డాడనే విషయాన్ని విస్మరించి, విమర్శలకు పాల్పడడం ఆయన నైతికను ప్రశ్నార్ధకం చేస్తుందని గుర్తుచేశారు. పార్టీ కేంద్ర కమిటీ కార్యదర్శి షేక్ షావలి వెనుక బలంగా నిలబడి, ఇలాంటి వారు చేసే ఆరోపణలను బలంగా తిప్పికొట్టాలని సునీత పిలుపునిచ్చారు.

# శివాజీ జయంతి వేడుకల్లో పాల్గొన్న -మాజీ కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి.



ఎల్బీనగర్/వార్తప్రభ(ఫిబ్రవరి 19):మన్సూరాబాద్ డివిజన్ పరిధిలో చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా మాజీ కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి వివిధ ప్రాంతాల్లో శివాజీ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. జడ్జస్ కాలనీ ఫేస్-1 శివాజీ పార్క్, సహారా రోడ్,హయత్‌నగర్ శివాజీ చౌరస్తా,బి.యన్ రెడ్డి నగర్ శ్రీపురం కాలనీ తదితర ప్రాంతాల్లో కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శివాజీ మహారాజ్ జీవితం యువతకు స్ఫూర్తిదాయకమని, హిందూ స్వరాజ్య స్థాపనలో ఆయన చూపిన ధైర్యం, నాయకత్వం చిరస్మరణీయమని కొనియాడారు. కార్యక్రమంలో వీఎచ్‌పీ, బీజేపీ నాయకులు, కాలనీ సంఘాల ప్రతినిధులు, శివాజీ అభిమానులు పాల్గొన్నారు.

# హయత్‌నగర్‌లో ఘనంగా శివాజీ జయంతి వేడుకలు.

- ముఖ్యఅతిథిగా హాజరైన మాజీ కార్పొరేటర్ నవజీవన్ రెడ్డి.



ఎల్బీనగర్/వార్తప్రభ (ఫిబ్రవరి 19):హయత్ నగర్ డివిజన్ పరిధిలోని శివంహిల్స్ కాలనీలో ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మాజీ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి, మన్సూరాబాద్ మాజీ కార్పొరేటర్ కొప్పుల నర్సింహా రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.శివాజీ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం నవజీవన్ రెడ్డి మాట్లాడుతూ...శివాజీ మహారాజ్ దేశభక్తి, ధైర్యసాహసాలు యువతకు ఆదర్శమని పేర్కొన్నారు. కాలనీ అభివృద్ధికి ఎల్లప్పుడూ కట్టుబడి పనిచేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కాలనీ వాసులు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బి.ఎన్.రెడ్డి నగర్‌లో శివాజీ జయంతి మహా పాదయాత్రలో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి.








ఎల్బీనగర్/వార్తప్రభ( ఫిబ్రవరి 19): బి.ఎన్.రెడ్డి నగర్ డివిజన్ పరిధిలో ఛత్రపతి శివాజీ మహారాజ్ 396వ జయంతి సందర్భంగా మహా పాదయాత్ర కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఎస్‌కేడీ నగర్ చౌరస్తా నుంచి శ్రీపురం కాలనీ వరకు జరిగిన ఈ పాదయాత్రను మాజీ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి ఆధ్వర్యంలో చేపట్టారు.ఈ కార్యక్రమానికి పలువురు ఆధ్యాత్మిక, సామాజిక, రాజకీయ ప్రముఖులు హాజరై శివాజీ మహారాజ్ చిత్రపటానికి నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ, శివాజీ మహారాజ్ వీరత్వం, ధర్మపాలన, దేశభక్తి యువతకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ప్రతి యువకుడు ఆయన చరిత్రను తెలుసుకుని ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు.కార్యక్రమం అనంతరం శ్రీపురం కాలనీలోని శివాజీ విగ్రహం వద్ద అన్నప్రసాద వితరణ నిర్వహించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పద్మావతి ప్లాజాలో ఘనంగా ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి ఉత్సవాలు,




కూకట్‌పల్లి, ఫిబ్రవరి 19(వార్తాప్రభ):కూకట్‌పల్లి భాగ్యనగర్ కాలనీలోని పద్మావతి ప్లాజాలో మహారాష్ట్ర వీరపుత్రుడు, హిందూ సామ్రాజ్య స్థాపకుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. కళ్యాణి శివ కృష్ణ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో సాగింది.ముందుగా శివాజీ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం దేశభక్తి నినాదాలతో కార్యక్రమ ప్రాంగణం మారుమోగింది. శివాజీ మహారాజ్ చూపిన ధైర్యసాహసాలు, పరిపాలనా నైపుణ్యం, స్వాభిమాన భావం గురించి పలువురు ప్రసంగించారు.యువతలో దేశభక్తి, స్వాభిమాన స్ఫూర్తిని నూరిపోసే మహనీయుడిగా శివాజీ మహారాజ్ నిలిచారని నిర్వాహకులు పేర్కొన్నారు. ఆయన జీవితం ప్రతి భారతీయుడికి ఆదర్శమని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాఘవ, భాస్కర్ తొట, శ్రీపతి, రాజేష్, హర్ష శ్రీ, సచిన్, వెంకట్, శివ బాబు, రాజా కుమార్, భారత, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## స్వరాజ్య స్థాపన కోసం శివాజీ చేసిన పోరాటం యువతకు ఆదర్శం :: బాలు యాదవ్.



కూకట్ పల్లి, ఫిబ్రవరి 19 (వార్తాప్రభ) :శేర్లింగంపల్లి నియోజకవర్గం వెంకటేశ్వర నగర్ 248 డివిజన్‌లో దిన బంధు కాలనీ చౌరస్తా వద్ద చత్రపతి శివాజీ మహారాజ్ 396వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి.ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమం, బైక్ ర్యాలీ భారీ స్థాయిలో నిర్వహించబడింది. పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొని శివాజీ మహారాజ్‌కు నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమానికి భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు పంతంగి బాలు యాదవ్,బీజేపీ హిందువుల సైన్యంతో కలిసి హాజరయ్యారు.అలాగే చత్రపతి శివాజీ యూత్ అసోసియేషన్ అధ్యక్షతన కుంచాల రాజు, బాలు, సువాసు,రేణు,మనోజ్,అజ్జు, రాజా తదితరులు కార్యక్రమాన్ని నిర్వహించారు.బీజేపీ నాయకులు రాజు రెడ్డి, అధ్యక్షులు నరేష్, గోవర్ధన్ చారి,జి.ఎస్.శ్రీకాంత్ యాదవ్,జి.ఎస్. సంపత్, డివిజన్ సెక్రటరీ రజిని, ఎస్సీ మోర్చా అధ్యక్షులు కుమార్,సీనియర్ నాయకులు శివశంకర్ యువ నాయకులు వీరేష్, మహేందర్, సురేష్, శ్రీను,రవి తదితరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# కేసుల పరిష్కారంలో జాప్యం వహించొద్దు -ఏలూరు రేంజ్ ఐజీపీ అశోక్ కుమార్



**గుడివాడ,ఫిబ్రవరి 19 (వార్తాప్రభ) :** కేసుల పరిష్కారంలో జాప్యం వహించొద్దని, రికార్డులను ఎప్పటికప్పుడు అప్డేట్‌గా ఉంచాలని ఏలూరు రేంజ్ ఐజీపీ జి. అశోక్ కుమార్ అన్నారు. స్థానిక రాజేంద్రనగర్ లోని గుడివాడ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. తొలుత ఐజీపీ అశోక్ కుమార్‌కు జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు, డీఎస్పీ ధీరజ్ వినీల్ లు మొక్కలు అందజేసి స్వాగతం పలికారు. కార్యాలయంలోని గదులు, చుట్టూ పక్కల ప్రాంతాలను పరిశీలించారు. పని ప్రదేశంలో ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీస్ స్టేషనుకు సమస్యల గురించి వచ్చేవారికి పట్ల సమానుభూతిగా ఉండాలని, చట్ట పరిధిలో విచారణ జరిపి పరిష్కారం అందించేలా చర్యలు చేపట్టాలన్నారు. సర్కిల్ పరిధిలో నేరాల నియంత్రణ, రాత్రిపూట గస్తీని పెంచాలని సూచించారు. మహిళల భద్రత కోసం అవగాహన కార్యక్రమాలు పెంచాలని, నేరాల నియంత్రణకు సీసీ కెమెరాల పర్యవేక్షణ, డ్రోన్ కెమెరాల సర్వలెన్స్ పెంచాలని సూచించారు. సిబ్బంది సంక్షేమానికి పెద్దపీట వేయాలని, వారి సమస్యలను తెలుసుకుని దానికి అనుగుణంగా కార్యాచరణ రూపొందించాలని అధికారులను ఆదేశించారు. రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రూరల్ సీఐ ఎస్ఎల్ఆర్ సోమేశ్వర రావు, ఇతర పోలీసు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రహదారి భద్రత మరియు ట్రాఫిక్ అవగాహన సదస్సు






**విజయవాడ,ఫిబ్రవరి 19 (వార్తాప్రభ) :** విజయవాడ వడ్డేశ్వరం కేఎల్ యూనివర్సిటీ ఆడిటోరియం లో డ్రైవర్లకు సిఐ కిషోర్ బాబు ఆధ్వర్యంలో ట్రాఫిక్ అవగాహన సదస్సు నిర్వహించారు. కేఎల్ యూనివర్సిటీ డ్రైవర్లు 120 మంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సీఐ కిషోర్ బాబు మాట్లాడుతూ డ్రైవర్ వృత్తి అనేది ఒక బాధ్యత గల జాబ్, ఉన్న జాబులో కల్లా డ్రైవర్ వృత్తి చాలా గొప్పది. మీద 60 మంది కాలేజీ పిల్లలు భవిష్యత్తు మీ చేతిలో ఉంటుంది. ప్రమాదం వచ్చినప్పుడు మీరు జాగ్రత్త వహించడం డ్రైవర్ల బాధ్యత.. ట్రాఫిక్ లో గాని మీరు ఎక్కువ వేగంగా వెళ్లడం అనేది చేయకూడదు. పైలట్ నడిపే వ్యక్తి కూడా ఒక వన్ అవర్ రెస్ట్ ఉంటుంది. అలాంటిది మీ డ్రైవర్లు వృత్తి అనేది రెస్ట్ అనేది ఉండదు.. మీరు చేసే వృత్తి పట్ల జాగ్రత్తగా ఉండాలి. మంచి యూనిఫాము నీటుగా ధరించాలి. అప్పుడే సమాజంలో గౌరవం అనేది వస్తుంది.. ఈ కార్యక్రమంలో ట్రాన్స్‌పోర్ట్ మేనేజర్ రాంప్రసాద్, అసిస్టెంట్ ట్రాన్స్‌పోర్ట్ మేనేజర్ ఎస్ సాయి, గ్యారేజ్ ఇంచార్జ్ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

# పవర్ లిఫ్టింగ్ లో ఏఎన్నార్ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థి ప్రతిభ



**గుడివాడ,ఫిబ్రవరి 19 (వార్తాప్రభ) :** స్థానిక అక్కినేని నాగేశ్వర రావు కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ కు చెందిన సిఎస్ఈ విభాగంలో బి.టెక్ ప్రథమ సంవత్సరం విద్యార్థి వై. సన్నీహిత్ రెడ్డి పవర్‌లిఫ్టింగ్‌లో విశేష ప్రతిభను ప్రదర్శించి కళాశాలకు గర్వకారణంగా నిలిచారు. అమరావతి పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ నిర్వహించిన రాష్ట్ర స్థాయి పవర్‌లిఫ్టింగ్ చాంపియన్‌షిప్ 2025–26 లో సబ్–జూనియర్ 59 కిలోల విభాగంలో ద్వితీయ స్థానం, డెడ్ లిఫ్ట్ నందు 125 కిలోల విభాగంలో ద్వితీయ స్థానం, మరియు బెంచ్ ప్రెస్ నందు 65 కిలోల విభాగంలో తృతీయ స్థానం సాదించాడు. పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ ఆఫ్ కృష్ణా డిస్ట్రిక్ట్ 2025–26 లో నిర్వహించిన జిల్లా స్థాయి పవర్‌లిఫ్టింగ్ చాంపియన్‌షిప్ సబ్–జూనియర్ 59 కిలోల విభాగంలో ద్వితీయ స్థానం, క్లాసిక్ పవర్ లిఫ్టింగ్ నందు 305 కిలోల (బ్యాక్ స్క్వాట్ 110కెజీలు, బెంచ్ ప్రెస్ 70కెజీలు, డెడ్ లిఫ్ట్ 125కెజీలు) లిఫ్ట్ చేసి ద్వితీయ స్థానం సాదించాడని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఆరిగ రామారావు తెలియజేశారు. ఈ సందర్భంగా కళాశాల పాలకవర్గ ప్రెసిడెంట్ ఎల్. ఆర్. కే .ప్రసాద్, సెక్రటరీ కరస్పాండెంట్ కె. ఎస్. అప్పారావు, కోశాధికారి పర్వతనేని కృష్ణ ప్రసాద్ లు వై. సన్నీహిత్ రెడ్డిని హృదయపూర్వకంగా అభినందించారు. చదువుతో పాటు క్రీడలలో కూడా ప్రతిభ కనబరిచి యువతకు ఆదర్శంగా నిలిచినందుకు ప్రత్యేకంగా ప్రశంసించారు. భవిష్యత్తులో కూడా మరిన్ని విజయాలు సాధించాలని కళాశాల యాజమాన్యం శుభాకాంక్షలు తెలియజేసింది.

# ఘనంగా శివాజీ జయంతి...గోఖలే వర్ధంతి




**కృత్తివెన్ను,ఫిబ్రవరి 19 (వార్తాప్రభ) :** మరాఠా సామ్రాజ్య స్థాపకుడు భారతీయ యోధుడు ఛత్రపతి శివాజీ జయంతి భారత స్వాతంత్ర్య ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన ఉదారవాదీ సామాజిక సంస్కర్త గోపాల కృష్ణ గోఖలే వర్ధంతి సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పల్లె పాలెం నందు ప్రధాన ఉపాధ్యాయులు టి వి వి ప్రసాదు, రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కొప్పినీడి సూర్య ప్రకాష్ వారి చిత్ర పటాలకు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా హెచ్ ఎం ప్రసాదు మాట్లాడుతూ శివాజీ మరాఠా సామ్రాజ్యానికి పునాదులు వేసి గొప్ప పరిపాలనా దక్షత,మతసాహనం, మహిళల పట్ల గౌరవం మరియు నౌకాదళ స్థాపన ఆయనను గొప్ప దార్శినికునిగా నిలిపాయని అన్నారు. సూర్య ప్రకాష్ మాట్లాడుతూ భారత దేశపు స్వాతంత్ర్య ఉద్యమంలో ప్రముఖ వ్యక్తి,సామాజిక సంస్కర్త అని 1866 మే 9 న జన్మించారని,మహాత్మా గాంధీ తన రాజకీయ గురువు గా చెప్పుకున్నారని విద్య కు చాలా ప్రాముఖ్యత ఇచ్చేవారని,1911 లో నిర్బంధ ప్రాథమిక విద్యను ప్రవేశ పెట్టడానికి ఒక బిల్లును రూపొందించి 6 నుండి 10 సంవత్సరాల వయస్సు గల బాల బాలికలకు ప్రాథమిక విద్యను అందించాలని ప్రభుత్వానికి సూచించిన తొలి నాయకుడు అనిఅన్నారు. ఆయన కుల వివక్షతను,బాల్య వివాహాలను వ్యతిరేకించారు. స్త్రీ విద్యను ప్రోత్సహించి,1905 లో సర్వెంట్స్ ఆఫ్ ఇండియన్ సొసైటీ అనే సంస్థను స్థాపించారని అన్నారు. ఈ కార్య క్రమంలో ఉపాధ్యాయులు యేసు పాదం విజయ్ కుమార్ మురళీ కృష్ణ ప్రభ రేఖ దుర్గా జ్యోతి త్రివేణి మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# భారత జాతి వీరత్వానికి ప్రతీక ఛత్రపతి శివాజీ : సూరే గాంధీ

- గుడివాడ బిజేపీ నాయకుల ఆధ్వర్యంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి..



**గుడివాడ,ఫిబ్రవరి 19 (వార్తాప్రభ) :** భారతజాతి వీరత్వానికి ప్రతీక ఛత్రపతి శివాజీ మహారాజ్ అని మచిలీపట్నం పార్లమెంట్ కన్వీనర్ సూరే లక్ష్మీనారాయణ (గాంధీ) పేర్కొన్నారు. గురువారం చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా స్థానిక సత్యనారాయణపురంలో ఆయన చిత్రపటానికి పూలమాల లేసి నివాళు లర్పించిన గుడివాడ పట్టణ బిజెపి నాయకులు, కార్యకర్తలు.. తొలుత గుడివాడ పట్టణ బిజెపి అధ్యక్షులు డా. మాచర్ల రామకృష్ణ (ఆర్.కె.) మాట్లాడుతూ ముఖ్య అతిథులుగా విచ్చేసిన మచిలీపట్నం పార్లమెంట్ కన్వీనర్ సూరే లక్ష్మీనారాయణ (గాంధీ), కృష్ణాజిల్లా ఉపాధ్యక్షులు అంగడాల సతీష్ చేతుల మీదగా ఈ కార్యక్రమం చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. సూరే గాంధీ మాట్లాడుతూ సనాతన ధర్మ పరిరక్షకుడు, హిందూ సామ్రాట్, సర్వ మానవాళికి దిక్సూచి, చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా బుధవారం గుడివాడ పట్టణ బిజెపి నాయకుల ఆధ్వర్యంలో ఆ మహానుభావుడికి పూలమాల లేసి నివాళులర్పించడం జరిగిందని తెలియజేశారు. అదేవిధంగా ఇలాంటి మహానుభావుల్ని మన దేశ యువత స్ఫూర్తిగా తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కొత్త చలపతిరావు, అంకం రాజు, చందు ఆంజనేయులు, చింత గంగయ్య, కుంభం అయ్యప్ప, మరియు బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన ఎస్ఐ ఎస్ పైడిబాబు..



**కృత్తివెన్ను,ఫిబ్రవరి 19 (వార్తాప్రభ) :** గరిశపూడి గ్రామంలో సాగిరాజు రఘువర్మ,నేతల శాంతరాజు పంట పొలం గ్రౌండ్ లో గ్రామ పంచాయతీ క్రికెట్ టోర్న మెంట్ ను కృత్తివెన్ను ఎస్ఐ– ఎస్ పైడి బాబు ప్రారంభించారు. గురువారం ప్రారంభమైన ఈ టోర్నమెంట్ మ్యాచ్ లు దరిదాపు 25 రోజులు పాటు నిరంతరాయంగా జరుగుతాయని ప్రతి రోజు 8 టీములు. నాలుగు మ్యాచ్ ఆడుతారని తెలిపారు ఈ టోర్నమెంట్ క్రీడాకారులకు బహుమతులు ఈ విధంగా ఇస్తున్నాట్లు గరిశపూడి సర్పంచ్ నాగిడి నాగార్జున అండ్ బ్రదర్స్ మొదటి బహుమతిగా 50,000 ప్రైజ్ మనీ ఇస్తున్నట్లు రెండో బహుమతిగా బస్వాని రామచంద్రరావు వారి కుమారులు 30 వేల రూపాయలు ప్రైజ్ మనీ మూడో బహుమతిగా వాతాడి శ్రీనివాసరావు 15వేల రూపాయలు నాలుగు వ బహుమతిగా బొమ్మిడి బాలకృష్ణ మాజీ సర్పంచ్ 10వేల రూపాయలు మ్యాన్ ఆఫ్ ది సిరీస్ బహుమతిగా 6000 రూపాయలను నక్కిరి రాజు బెస్ట్ బ్యాట్స్ మెన్ కు బహుమతిగా 5000 రూపాయలు బొడ్డుపల్లి చిట్టి మోసే బెస్ట్ బౌలర్ కు 5000 రూపాయలు బహుమతిగా బస్వాని గోవిందరాజు అందిస్తున్నారని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నాగిడి నాగర్జున బొమ్మిడి బాలకృష్ణ జనసేన నాయకులు పిన్నింటి రాంబాబు బసవని రామచంద్రరావు గరిశ పూడి గ్రామ పంచాయతీ క్రికెట్ టోర్నమెంట్ కమిటీ సభ్యులు వై దాని రమేష్ బస్వాని నరేంద్ర సీరింగి రవి బస్వాని భూపతిరాజు కౌరు పండు కౌరు శివశంకర్.కురేళ్ళ జోసెఫ్ తంబి మరియు వాటాల సాయి పాల్గొన్నారు....

# 28వ తేదీలో ట్రేడ్ లైసెన్స్ రెన్యువల్ చేసుకోండి - మున్సిపల్ కమీషనర్ మనోహార్



**గుడివాడ,ఫిబ్రవరి 19 (వార్తాప్రభ) :** స్థానిక పురపాలక సంఘ కౌన్సిల్ హాల్ లో మున్సిపల్ కమీషనర్ సింహాద్రి మనోహర్ ఆధ్వర్యంలో పబ్లిక్ హెల్త్ మరియు శానిటేషన్ పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్యంగా పురపాలక సంఘ పరిధిలో ఉన్న ప్రతి ఒక్క షాపుకి ట్రేడ్ లైసెన్స్ కలిగి ఉండాలని, ట్రేడ్ లైసెన్స్ కలిగి ఉన్న ప్రతి షాపు కూడా ఫిబ్రవరి 28 లోపు రెన్యువల్ చేయించుకోవాలని మరియు పురపాలక సంఘ చట్ట ప్రకారం ట్రేడ్ లైసెన్స్ లేకుండా ఎటువంటి వ్యాపారం నిర్వహించరాదని, ఈ విషయం మీద పట్టణంలోని వ్యాపారులకు అవగాహన కల్పించవలసినదిగా సిబ్బందిని ఆదేశించారు. లైసెన్స్ లేకుండా వ్యాపారం నిర్వహిస్తున్న వారికి నోటీసులు జారీ చేసి చట్టప్రకారం వారి మీద చర్యలు తీసుకోవాల్సిందిగా ఆదేశించడం అయినది. అదే విధంగా దోమలు నివారణకు, స్ప్రేయింగ్, ఫాగింగ్, డ్రైన్ క్లీనింగ్ మరియు మైనర్ డ్రైన్ల డీసిల్టేషన్ పనులను సమయపాలనతో పూర్తి చేసి ఎటువంటి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే శానిటేషన్ సిబ్బంది మరింత బాధ్యతతో పనిచేసి ప్రజల సహకారంతో పట్టణాన్ని స్వచ్ఛంగా.. ఆరోగ్యకరంగా ఉంచాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పబ్లిక్ హెల్త్ అధికారులు, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# అన్న క్యాంటీన్ల నాణ్యత, పారదర్శకతను పెంచేందుకు అడ్వైజరీ కమిటీలు కృషి చేయాలి

-అన్న క్యాంటిన్ ట్రస్ట్ సిఇఓ పి. వంశీధర్





**గుడివాడ,ఫిబ్రవరి 19 (వార్తాప్రభ) :** అన్న క్యాంటీన్ల నాణ్యత, పారదర్శకతను పెంచేందుకు అడైజరీ కమిటీల ద్వారా వారానికి రెండు సార్లు తనిఖీలు తప్పనిసరి.. అన్న క్యాంటిన్ ట్రస్ట్ సిఇఓ పి. వంశీధర్ అన్నారు. గురువారం గుడివాడ మున్సిపాలిటీ పరిధిలో నిర్వహిస్తున్న అన్నా క్యాంటీన్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎస్. మనోహర్ కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా క్యాంటీన్లలో అందిస్తున్న ఆహార నాణ్యత, పరిశుభ్రత, భోజన పంపిణీ విధానం మరియు సిబ్బంది పనితీరును సీఈఓ సమీక్షించారు. ఈ క్రమంలో లబ్ధిదారులతో మాట్లాడి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. ఆహార నాణ్యతను ఎల్లప్పుడూ ఉన్నత ప్రమాణాలతో కొనసాగించాలని సంబంధిత అధికారులకు సూచించారు. అనంతరం మున్సిపల్ కార్యాలయంలో అన్నా క్యాంటీన్ అడ్వైజరీ కమిటీ సభ్యులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. క్యాంటీన్ నిర్వహణ, సరఫరాలు, హాజరు వివరాలు మరియు ఇతర పరిపాలనా అంశాలపై చర్చించారు. సేవలను మరింత మెరుగు పర్చేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అన్న క్యాంటీన్ చైర్మన్లు గోకవరపు సునీల్ కుమార్, కళింగ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ మజ్జాడ నాగరాజు, ఇతర కమిటీ సభ్యులు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# రీ సర్వే పకడ్బందీగా నిర్వహించాలి -కలెక్టర్ బాలాజీ



**గుడివాడ,ఫిబ్రవరి 19 (వార్తాప్రభ) :** రీ సర్వే కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ స్థానిక ఆర్డిఓ కార్యాలయాన్ని సందర్శించి డివిజన్ పరిధిలో రీ సర్వే జరుగుతున్న 4 గ్రామాల రికార్డులను పరిశీలించి సర్వే ఎలా చేశారు, ఏమైనా సమస్యలు ఉన్నాయా అని వివరాలను సంబంధిత సర్వేయర్లతో మాట్లాడి తెలుసుకున్నారు. అంతేకాకుండా డివిజన్ పరిధిలో ప్రభుత్వం ప్రజలకు కల్పించిన రెవెన్యూ క్లినిక్ వంటి వివిధ రకాల నూతన సేవల అమలు గురించి సమీక్షించారు. అనంతరం కలెక్టర్ పట్టణం లోని ఇందిరా కాలనీ సందర్శించి అక్కడ సమకూరుస్తున్న వసతులకు సంబంధించి జరుగుతున్న అభివృద్ధి పనులు పరిశీలించారు. ముఖ్యంగా మురుగునీటి వ్యవస్థ, రహదారి నిర్మాణ పనులు సజావుగా పూర్తి చేయాలని సూచించారు. ఈ పర్యటనలో కలెక్టర్ వెంట సహాయ కలెక్టర్ ఫర్హీన్ జాహిద్, గుడివాడ ఆర్డిఓ జి బాలసుబ్రమణ్యం, తహసిల్దారు కిరణ్, పలువురు రెవెన్యూ సిబ్బంది, సర్వేయర్లు పాల్గొన్నారు.

# కుటుంబ సమగ్ర సమాచార సర్వేకు ప్రజల సహకరించాలి

-కమీషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ



**కాకినాడ,ఫిబ్రవరి 19 (వార్తాప్రభ) :** ప్రభుత్వం నిర్వహిస్తున్న కుటుంబ సమగ్ర సమాచార సర్వేకు నగర ప్రజలు పూర్తి స్థాయిలో సహకరించాలని కాకినాడ నగర పాలక సంస్థ కమీషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ విజ్ఞప్తి చేశారు. నగరంలోని నరసన్న నగర్ ప్రాంతంలో కొనసాగుతున్న సర్వే కార్యక్రమాన్ని ఆయన డిప్యూటీ కమీషనర్ కె. శ్రీనివాసుతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ, ప్రభుత్వం నుంచి అందిన ఆదేశాల మేరకు కుటుంబ సమగ్ర సమాచార సర్వేను వేగవంతంగా చేపట్టినట్లు తెలిపారు. నిర్దిష్ట గడువులో సర్వేను పూర్తి చేయడానికి ప్రత్యేక బృందాలను నియమించి పర్యవేక్షణ కొనసాగిస్తున్నట్లు చెప్పారు. ప్రతి కుటుంబంలోని ఆర్థిక, సామాజిక,విద్యా తదితర అంశాలకు సంబంధించిన పూర్తి వివరాలను సిబ్బందికి స్పష్టంగా అందించాలని ఆయన ప్రజలను కోరారు. సర్వే ద్వారా సేకరించిన సమాచారం ఆధారంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన వారికి సమర్థవంతంగా అందించవచ్చని తెలిపారు. సర్వే సిబ్బందికి అవసరమైన సమాచారం ఇవ్వడంలో ప్రజలు సహకరించాలని, ఎలాంటి అపోహలకు తావులేకుండా నిజమైన వివరాలను తెలియజేయాలని కమీషనర్ సత్యనారాయణ సూచించారు. నగర అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాల అమలుకు ఈ సర్వే కీలకమని ఆయన పేర్కొన్నారు.


# 435010 సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

- మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రాయల సుబ్బారావు



**విస్సన్నపేట,ఫిబ్రవరి 19 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలో పుట్రెల ఏడు కుటుంబాలకు, కలగర గ్రామంలో రెండు కుటుంబాలకు చశీద్రుపట్ల తండా తదితర గ్రామాలకు సంబంధించి 11 చెక్కులు 43 50 10 రూపాయలను అందించి వారి కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించినట్లు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు రాయల సుబ్బారావు తెలియజేశారు. కూటమి ప్రభుత్వం హయాంలో పేద కుటుంబాలకు వైద్య ఖర్చులు నిమిత్తం ఆర్థిక భరోసా ఇచ్చే లక్ష్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో చెక్కుల పంపిణీ కార్యక్రమం జరుగుతున్నట్లు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో పుట్రెల గ్రామ పార్టీ అధ్యక్షులు అరిగే శ్రీనివాసరావు, తెలుగు యువత రాష్ట్ర నాయకులు కే రాజా, జిల్లా నాయకులు ఆకుల సత్యనారాయణ, విస్సన్నపేట పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కొంగల శ్రీనివాసరావు, ముత్తం శెట్టి వంశీ తదితరులు పాల్గొన్నారు.

# ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు



**హనుమాన్ జంక్షన్,ఫిబ్రవరి 19 (వార్తాప్రభ) :** మద్దికుంట జిల్లా పరిషత్ హై స్కూల్ నందు దారపు రెడ్డి భాస్కరరావు ఆధ్వర్యంలో మహారాష్ట్ర హైందవ నిర్మాత చత్రపతి శివాజీ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా భాస్కర్ రావు మాట్లాడుతూ చత్రపతి శివాజీ మహారాష్ట్ర రాజ్యంలో జన్మించారు. చిన్ననాటి నుంచి తన తల్లి జిజియా బాయ్ మార్గదర్శకత్వంలో గొప్ప వీర చరిత్ర కలిగిన నాయకుల. జీవితాలను బాగా అర్థం చేసుకుని భయమే తెలియని గొప్ప వీరుడుగా మహమ్మదీయ మతానికి వ్యతిరేకంగా అన్ని మతాలు సమానమే అని తెలియజేస్తూ, ఎన్నో యుద్ధాల్లో పాల్గొని మొఘలుల ను ఎదిరించిన గొప్ప భారతీయుడే శివాజీ. మనందరికి ఆదర్శనీయమని, 1674లో రాయగడ కోటలో చత్రపతి అనే బిరుదును మిగిలిన రాజ్యాల రాజులందరూకలిసి ఆయనకు పట్టాభిషేకం చేశారు. తన తండ్రి సైన్యం కంటే ఎక్కువ సైన్యాన్ని, రాజ్య విస్తరణను బాగా విస్తరించి తన రాజ్య ప్రజలకు సేవలు అందించిన ధైర్యశాలి ఛత్రపతి శివాజీ. మీరంతా ఆయన జీవితాన్ని చదివి మంచి లక్షణాలు అలవాటు చేసుకోవాలని విద్యార్థులకు భాస్కర్ రావు వివరించారు.

# వైద్యం నిమిత్తం రెండు లక్షలు ఎల్.ఓ.సి. ని మంజూరు చేయించిన ఎమ్మెల్యే



**పెనుగంచిప్రోలు, ఫిబ్రవరి 19 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు మండలం లోని, తోట చర్ల గ్రామం లో పులగం వెంకట గోపి కీ అనారోగ్యం కారణం గా గుంటూరు ప్రైమ్ హాస్పిటల్ లో జాయిన్ అవ్వగా వైద్యం నిమిత్తం స్థానిక ఎమ్మెల్యే శ్రీ రామ్ రాజగోపాల్ తాతయ్య దృష్టి కీ రాగ వెంటనే రెండు లక్షల రూపాయలు ఎల్.ఓ.సి. ని మంజూరు చేయించారు. ఈ సందర్భంగా వెంకట గోపి ఎమ్మెల్యే తాతయ్య కు కృతజ్ఞతలు తెలిపారు...

